

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :57 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఆగస్టు 22, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656





కాళేశ్వరంపై

# వాడీవేడిగా వాదనలు

- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

**హైదరాబాద్,21(తెలుగు వెలుగు):** మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి

# నామినేషన్

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ,ఆగష్టు 21(తెలుగు వెలుగు):** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. మిగతా2లో...

## నేడు బీహార్, బెంగాల్లో

# మోడీ పర్యటన

- రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



**న్యూఢిల్లీ,ఆగష్టు 21(తెలుగు వెలుగు):** భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ మిగతా2లో...

## భారత్‌లో పెట్టుబడులు

# పెట్టండి

- విదేశాంగ మంత్రి జైశంకర్



2లో



## మూసీ సుందరీకరణ

# పేరుతో దోపిడీ

### మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, 21(తెలుగు వెలుగు):** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి మిగతా2లో...



# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

- అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం

**న్యూఢిల్లీ,ఆగష్టు 21(తెలుగు వెలుగు):** ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 .. పార్లమెంట్‌లో పాసైంది. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. మిగతా2లో...

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని

# మాట్లాడుతున్నావ్

- తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా
- యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదాద..?
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, 21(తెలుగు వెలుగు):** తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా.. అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని దర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, మిగతా2లో...

## మేడారంలో 40 కోట్లతో

# స్మృతి వనం

- మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి



2లో

## జర్నలిస్టుల భూములపై

# సుప్రీం తుది తీర్పు

- గతంలో ఇచ్చిన తీర్పుపై రివ్యూ తిరస్కరణ



**న్యూఢిల్లీ,ఆగష్టు 21(తెలుగు వెలుగు):** తెలంగాణలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టులో మరోసారి చుక్కెదురైంది. జిహెచ్ఎంసి పరిధిలో భూకేటాయింపుల్ని రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీం మిగతా2లో...

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ –ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ– ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు– బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి: విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, ఆగష్టు 21(తెలుగు వెలుగు):** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

# పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. ఇవాళ రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు. డబ్బులు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# మూసీ సుందరీకరణ పేరుతో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

తెరలేపిందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ.1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు– గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు– తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు– ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు– చేసినట్లు– వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు– కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు–ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ– కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# రాష్ట్రాల ఆదాయం తగ్గకుండా చూడాలి: భట్టి



**న్యూఢిల్లీ, ఆగష్టు 21(తెలుగు వెలుగు):** రాష్ట్రాల ఆదాయాలు క్షీణించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు నిధుల పంపిణీ వాటా ప్రకారం జరగడం లేదని అన్నారు. ఢిల్లీలో జిఎస్టి సమావేశంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆదాయాలు పడిపోకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు. సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు దెబ్బతినే ప్రమాదం జరుగుతుందని తెలియజేశారు. దేశ ఆదాయ వృద్ధిలో రాష్ట్రాలల కృషి గణనీయమని, జిఎస్టి రేట్ల సరళీకరణ, పన్ను భారం తగ్గించడం ఆహ్వానించదగినదే అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జాతీయ ఆదాయం తగిన వాటా రావడం లేదని విమర్శించారు. పరిహార సెస్సు కొనసాగించి.. ఆదాయాన్ని పంచాలన్న భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ– ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్‌ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్‌ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు– ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు– తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# మేడారంలో 40 కోట్లతో స్మృతి వనం

**● మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి**

**హైదరాబాద్,ఆగష్టు 21(తెలుగు వెలుగు):** మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు– రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురు వారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ.150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతర కు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు– మంత్రి ధనసరి అనసూయ వెల్లడించా రు. 13 వ శతాబ్దం నాటికి చెందిన మేడారం తల్లుల చరిత్ర, గిరిజన సంస్కృతిని తెలియ చేసే విధంగా ఈ స్మృతి వనం ఉంటు–ందని వివరించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు– చేస్తున్నట్టు– చెప్పారు. దీనితో పాటు– అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు– తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ.110 కోట్లు– కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ.150 కోట్లు– కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ– సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు– మంజూరు చేసిందని సీతక్క తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.2,200 కోట్ల వ్యయంతో లక్షా 15 వేల 089 పను లను చేపడుతున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. దీనిలో 1630 అంగన్వాడీ భవనాలు, 3157 గ్రామపంచాయితీ భవనాలు, ఇంకుడు గుంతలు, టాయిలెట్లు– తదితర నిర్మాణాలను చేపడుతున్నట్టు– వివరించారు. ఈ పనులను ఆయా నియోజక వర్గాల్లో ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని మంత్రి వివరించారు.

# జర్నలిస్టుల భూములపై సుప్రీం తుది తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తోసిపుచ్చింది. ఎంపిలు, ఎంఎల్‌ఎలు, జర్నలిస్టు తదితర సొసైటీల తరపున ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ్ లూథ్రా సహా మొత్తం 8 మంది వాదించారు. 2008లో కేటాయింపులు జరిపి నిర్మాణాలు కూడా చేపట్టారని ఇప్పుడు వేరే చోటు–కు వెళ్లలేరంటూ వాదిం చారు. కరుణ, దయతో ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగ స్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనాన్ని కోరారు. రూ.8 నుంచి 30 వేల జీతాలుండే



జర్నలిస్టుల్ని రూ.2.5 లక్షలు (జీతాలు, అలవెన్సులు) పొందే ఎంపిలు, ఎంఎల్‌ఎలులు, ఐఏఎస్‌లతో సమానంగా చూస్తున్నారని వాదించారు. జర్నలిస్టులది ప్రత్యేక తరగతి అని, ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా పనిచేస్తారని కోర్టుకు విన్నవించారు. అయినా ధర్మాసనం పట్టించుకోలేదు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్టుకి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

# ఇండియా కూటమి తీరు దారుణం

**● మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**న్యూఢిల్లీ, 21(తెలుగు వెలుగు):** లోక్ సభలో ఇండియా కూటమి వ్యవహరిస్తున్న తీరు దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాజ్యాంగ సవరణను దేశమంతా స్వాగతిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ బిల్లు తీసుకొస్తే కాంగ్రెస్ ఎందుకు బాధపడుతోందని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల కోసం ఈ బిల్లు తీసుకురాలేదని, అన్ని పార్టీలకు వర్తించేలా బిల్లు తీసుకొచ్చామని కిషన్ రెడ్డి అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మద్దతు ఎవరడిగారని నిలదీశారు. చైనా, ఉక్రెయిన్ నుంచి రావాల్సిన యూరియా కొంత ఆలస్యమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా అడగపోయినా యూరియా ఇస్తామని తెలియజేశారు. 50 వేల



మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
22 ఆగస్టు 2025



# మన రాష్ట్ర ప్రజలకే ఉద్యోగాలు కల్పించాలి

## - తెలంగాణ ఉద్యమకారుడు రాములు నేత



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 21:** మన రాష్ట్రంలో చాలా కంపెనీలు ఉన్నాయని మన రాష్ట్ర ప్రజల కె ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని కంపెనీ యజమానులను ఆయన డిమాండ్ చేశారు. జహీరాబాద్ పట్టణంలోని స్థానిక పచ్చ తోరణం హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విధంగా అన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాల నుండి వచ్చి కంపెనీ లో పనులు కల్పించుకుంటున్నారని మన రాష్ట్ర ప్రజలను పక్కన పెడుతున్నారని ఆయన కంపెనీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీలకు మన రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తుంది అయినా మా కంపెనీలు మా ఇష్టం అనే విధంగా మాట్లాడుతున్నారన్నారు .ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ వ్యవస్థాపకుడు మహమ్మద్ ఇమ్రాన్, జాగో తెలంగాణ కార్యవర్గ సభ్యులు మాదినం శివప్రసాద్, మరియు పి. దశరథ్, వర్తక వ్యాపార సంఘం అనగరమేష్, హత్నూర్ సంతోష్, బాచ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బందుకు వివిధ పార్టీల సంఘాలు మద్దతు తెలపాలి

## - తెలంగాణ ఉద్యమకారుడు రాములు నేత

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 21:** తినుబండారాలు నాసిరకం మరియు ఏ టు వస్తువుల తయారీ వంటి మోసపూరిత వ్యాపారాలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా తయారు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు రాములు నేత వ్యాపారస్తులపై మండిపడ్డారు. ఏ వన్ వస్తువులు వా డే మన రాష్ట్రాన్ని ఏ టు వస్తువులు తయారు చేసి మన రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు.

# కొత్త కమిషనర్‌గా శ్రీ టి. శివాజీ



**సదాశివపేట ఆగస్టు 21 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటమున్సిపాలిటీకి కొత్త కమిషనర్‌గా శ్రీ టి. శివాజీ పదవీ బాధ్యతలు స్వీకరించగా, మున్సిపాలిటీ తరఫున ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలుకుచున్నాం. అంతేకాక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) కు బదిలీ అయిన మాజీ కమిషనర్ శ్రీమతి జె. ఉమ నిబద్ధత, మార్గదర్శకత్వం, సదాశివపేట పురపాలక అభివృద్ధికి అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తు కార్యక్రమాలలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

## - 71 మందికి వైద్య పరీక్షలు

**నరసింహుల పేట ఆగస్టు 21:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 71 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు తెలియజేశారు

# పేదల వైద్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

## • కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి.



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 21** జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో తమ పార్టీ కార్యాలయంలో మనీ యార్ పల్లి గ్రామానికి చెందిన బుజ్జమ్మ కు 60000 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి అందజేశారు. అనంతరం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మరియు సిద్ధం ఉజ్వల్ రెడ్డి లకు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ముబీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షత్ పటేల్, శ్రీకాంత్ రెడ్డి, అక్బర్, జుబేర్, అశ్విన్ పాటిల్, అరుణ్ ,నరేష్ , మల్లికార్జున్, ఇమామ్ పటేల్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, నరసింహ యాదవ్, మనీ యార్ పల్లి కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ ,మోహిన్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన

## • నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమము

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 21 తెలుగు వెలుగు ప్రతినిధి:** మహిళా శిశు వికాలంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై వోక్సన్ యూనివర్సిటీ ,కంకోల్,విద్యార్థినీ విద్యార్థులకు గురువారం అవగాహనా కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మాట్లాడుతూ ...NDPS చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరపరా ముఠాలు ప్రధానంగా విద్యార్థుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరపరా చేస్తున్నారని, విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి మాట్లాడుతూ... విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము "మిషన్ పరివర్తన" కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వోక్సన్ యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్, ఉపాధ్యాయ యూనివర్సిటీ డీన్ అన్నం నేని శ్రీలత, శ్రీధర్ డైరెక్టర్ అండ్ సెక్యూరిటీ, కాంకోల్ మెడికల్ ఆఫీసర్ రాణి, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్ పోలీస్ అధికారి , మహిళా జిల్లా సాధికారత సమాన్వయకర్త పల్లవి,మరియు మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేపిహెచ్బి కాలనీలో నేడు జరగనున్న పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలు...

## • టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్‌ను ఆహ్వానించిన కాపు సంఘం నాయకులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా కూకట్పల్లి మెగాస్టార్ చిరంజీవి అభిమానులు కెపిహెచ్బి కాలనీ, రమ్య గ్రౌండ్ వద్దఉదయం 10:00 లకు కేక్ కటింగ్, జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు కాపు సంఘం నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా అత్యంత భారీగా అన్న సమారాధన, కొంతమందికి వైద్య నిమిత్తం ఆర్థిక సాయంజరిపే కార్యక్రమంకు హాజరై జయప్రదం చేయవలసిందిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నీ కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్పల్లి కాపు సంఘ గౌరవ అధ్యక్షులు బచ్చు రాజా, కూకట్పల్లి కాపు సంఘం ఉపాధ్యక్షులు కాంగ్రెస్ యువ నాయకుడు బచ్చు మల్లి , పోతురాజు వెంకట సుభాష్, వలవలనాయుడు, మురళి, కాంగ్రెస్ యువ నాయకులు శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతో ఉండాలి





**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) ఆగస్టు 21** ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి రాంగోపాల్ పేట డివిజన్ లోని చుట్టాలబస్తీ లో పర్యటించారు. ముందుగా ఇటీవల నాలా వెంట ఉన్న గోడ కూలిన ప్రదేశాన్ని పరిశీలించారు. వెంటనే గోడ నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నాలాలో సిల్ట్ తొలగింపుకు కూడా చర్యలు చేపట్టాలని చెప్పారు. బస్తీలోని పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు వరిగిపోయి, శిథిలావస్థకు చేరాయని, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్స్ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వెంటనే ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించి నూతనంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలను కూడా సరిచేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. స్థానిక వ్యాయామశాల వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడం వలన నీరు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు విన్నవించగా, వెంటనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎమ్మెల్యే వెంట డిసి డాకు నాయక్, ఈ ఈ సుబ్రమణ్యం, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, ఎస్ ఎన్ డి పి డి ఈ సందీప్, ఎంట మాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కె. కిషోర్, సతీష్ తదితరులు ఉన్నారు.

# 2 కోట్ల రూపాయల నిధులతో రాజంపేట నుండి హాస్టల్ గడ్డ ఈద్గా వరకు సిసి రోడ్ నిర్మాణం, రాజంపేట ఫిల్టర్ బెడ్ లోపల సిసి రోడ్, లైటింగ్ ఏర్పాటు



**సంగారెడ్డి ఆగస్టు 21 తెలుగు వెలుగు ప్రతినిధి :** సెప్టెంబర్ 10 వరకు పనులు ప్రారంభించాలని మున్సిపల్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి సంగారెడ్డి మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమీక్షరాజంపేట X రోడ్ నుండి ఈద్గా వరకు సిసి రోడ్ వేయించాలని, పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డిరాజం పేట ఫిల్టర్ బెడ్ లోపల ప్రాంగణం లో పూర్తిగా సిసి రోడ్ వేయాలని అధికారులకు తెలిపారుఫిల్టర్ బెడ్ లో ఎల్లప్పుడూ వెలుతురు ఉండేలా ప్రత్యేకంగా స్థంబాలు ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనరాజంపేట నుండి ఈద్గా వరకు సి సి రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ లో సిసి , లైటింగ్ పనులకు 2 కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని జగ్గారెడ్డి కి తెలిపిన అధికారులుమున్సిపల్ జెనరల్ ఫండ్ ద్వారా సిసి రోడ్ నిర్మాణం తో పాటు ఫిల్టర్ బెడ్ లోపల సిసి, లైటింగ్ పనులు చేసేలా చూడాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డివేరే ఏదైనా. ఫండ్ వచ్చిన తర్వాత జెనరల్ ఫండ్ కు అడ్జెస్ట్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లకు అనుమతి కోరాలని నిర్ణయం

# అంగరంగ వైభవంగా శివాలయ 15వ వార్షిక మహోత్సవం



**సదాశివపేట ఆగస్టు 21 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని కోహిర్ గౌని లోని శ్రీ శివాలయం 15 వ వార్షిక మహోత్సవంలో భాగంగా ఉదయము స్వామి వారి సుప్రభాత సేవ తదుపరి మహాగణపతి మహాగౌరీ స్వస్తి పుణ్యాహవాచనం ఆవాహిత మంటపదేవత, రుద్ర స్వాకార హవనము,రుద్రాభిషేకము తదుపరి ఈ సంవత్సరము ప్రప్రథమంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. దేవాలయం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఈ సంవత్సరము విశేషంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భక్తులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని ఆదిదంపతుల ఆశీస్సులు పొంది మహా ప్రసాదం స్వీకరించారు.

# జోగిపేటలో.. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దవాఖానికి ఏమైంది..

● జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్లు అందరూ సెలవుల్లో.. లేదంటే రిజైన్ చేస్తామని బెదిరింపులు... ● డాక్టర్ డిసిహెచ్ఎస్ సంగారెడ్డి అధికారికి ఫోన్ చేస్తే.. కలెక్టర్కు ఫిర్యాదుచేయండిసమాధానం. ● గర్భిణీ స్త్రీల పట్ల గైనకాలజిస్ట్ డాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహారం

బాధితురాలు మీడియా ప్రతినిధులతో గైనకాలజిస్ట్ వైద్యురాలిని అడిగితే.. డాక్టర్ అమ్మకి కోపం వచ్చింది.. ● తస్లీమ్ అనే గైనకాలజిస్ట్ డాక్టర్.. జోగుపేటకు చెందిన సాయి భవాని అనే గర్భిణీ పట్ల దురుసు మాటలు మాట్లాడుతున్నారని ఆమె ఆవేదన. ● సంగారెడ్డి ఆసుపత్రికి స్టిచెస్ కోసం వెళ్తే.. ఈ కుట్లు కూడా జోగిపేట్ లో వేయరా.. అని అక్కడి వైద్యుల ఉచిత సలహా.. ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా చర్యలుచేపట్టాలని గర్భిణి సాయిభవాని ఆవేదన..

**జోగిపేట ఆగస్టు 21 తెలుగు వెలుగు ప్రతినిధి:** స్వయంగా దేవుడే కరుణిస్తే..పూజారి కనికరించనట్లు తయారయింది జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పరిస్తితి. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సొంత నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలి..ఎవరిని కూడా చిన్న చిన్న కారణాలతో సంగారెడ్డి ,గాంధీఆసుపత్రులకి రిఫర్ చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు సైతం జారీ చేశారు. కానీ..దానికి విరుద్ధంగా ఇక్కడి ఆసుపత్రిలో కొందరు వైద్యుల తీరు పట్ల విమర్శలుగుప్పుమంటున్నాయి.. ఇది ఇలా ఉంటే గైనకాలజిస్ట్ ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య ఆరోగ్య పరిస్తితి బాగోలేదని నెల రోజుల సెలవు పెట్టినట్లు సమాచారం.! అంతే కాదు ఈ సూపరింటెండెంట్ పదవి కూడా ఆమెకు వద్దు అనే విమర్శలు ఆసుపత్రిలో జోరుగా వినిపిస్తున్నాయి.! అసలు దీనంతటికీ జరిగిన కారణం ఏమిటి.



జిల్లా అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న సౌజన్య అలా సెలవులో ఉంటే.. మరో గైనకాలజిస్ట్ వైద్యురాలు తస్లీమ్ గర్భిణీ స్త్రీల పట్ల దురుసుగామాట్లాడుతున్నారని గర్భిణీలు వారి ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. జోగిపేట పట్టణానికి చెందిన సాయి భవాని కిఇద్దరుమగసంతానం. ప్రస్తుతం మూడవ కాన్పుకు వైద్యులు సూచిస్తున్న సలహాల మేరకు ఆ గర్భిణి గైనకాలజిస్ట్ వైద్యురాలు తస్లీమ్ ట్రీట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆరోనెల పూర్తి కావస్తోంది. ఆమె గర్భ సంచి కిందికి జారుతుందని సమస్యని డాక్టర్ కి వివరించింది. ఆ డాక్టర్ కుట్లు వేయడం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసింది. సంగారెడ్డి వైద్యులు ఈ చిన్న సమస్యకు జోగిపేట ఆసుపత్రిలో కుట్లు వేయరా.. అనే ఉచిత సలహా ఇచ్చి ఆ గర్భిణి స్త్రీ సాయి భవానిని రిటర్న్పంపించారు. గురువారం ఆ గర్భిణీ జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చెకప్ కోసం వచ్చింది. గర్భిణి భర్త సుందర్ ఆసుపత్రిలోనే ఉన్న ఒక విలేకరిని సంప్రదించి జరిగిన పూర్తివిషయాన్నివివరించాడు. వెంటనే ఆ గర్భిణీ స్త్రీ కూడా డాక్టర్ మాట్లాడుతున్న మాటలు చెప్పడం జరిగింది. వెంటనే వారిని తీసుకొని గైనకాలజిస్ట్ వైద్యురాలి వద్దకు వెళ్లడం జరిగింది. డ్యూటీలో ఉన్న వైద్యురాలు తస్లీమ్ ఆగ్రహానికి గురయ్యారు. ఐదు నిమిషాలు ఆగండి లోనికి పిలుస్తానుఅనిచెప్పారు. అనంతరం లోనికి పిలిచారు. అక్కడే ఉన్న ఫిజీషియన్ నితిన్ డాక్టర్ తో సార్ పోలీసులకి ఫోన్ చేయండి..గర్భిణీస్త్రీతోపాటు,విలేకరులను కూడా పోలీసులకు చెప్పి లోపల పెట్టేద్దాం అని తీవ్రస్థాయిలో ఉగ్ర రూపం చూపించారు. వెంటనే అక్కడ ఉన్న విలేఖరి కలెక్టర్ గారికి ఫోన్ చేయడం జరిగింది. కలెక్టర్ బిజీ ఉండడంతో.. డాక్టర్ డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డికి ఫోన్ చేసి గర్భిణీ స్త్రీతోపాటు డాక్టర్ల తో చరవాణిలో మాట్లాడారు. వెంటనే ఆ గర్భిణీ స్త్రీ తోటి కలెక్టర్ కి ఫిర్యాదు చేయించండి. అని చెప్పడం జరిగిందనిబాధితురాలితోపాటు ఫిజీషియన్ డాక్టర్ నితిన్ కూడా అదే సమాధానం చెప్పారు. డాక్టర్ అమ్మకు కోపం వచ్చింది.. జిల్లా డాక్టర్ తో ఫోన్లో.. నాకు కూడా సెలవు కావాలి.. లేదంటే రీజైన్ చేసేస్తాను.. అంటూ ఫోన్ కట్ చేసి టైం ఇంకా 15 నిమిషాలు మిగిలి ఉండగానే వెళ్ళిపోతూ నేను డిజైన్ చేసేసా అందరు విలేకరులకు చెప్పండి వార్తలు రాసుకోండి అని చెప్పడం ఆమెకేచెల్లిందనిచెప్పుకోవచ్చు. మరి ఈ విషయంపై ఆ గర్భిణీ స్త్రీ సాయి భవానికి న్యాయం జరిగేనా..మరి సెలవులు అడుగుతున్న గైనకాలజిస్ట్ డాక్టర్లపై తమ్ముడు శాఖ మంత్రి, జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.! బాధితురాలు మాత్రం మంత్రి సొంత నియోజకవర్గ కేంద్రంలోని పరిస్థితి ఈ విధంగా ఉందని.. స్వయంగా మంత్రిఈ ఆసుపత్రిని సడన్ విజిట్ చేసి గరీబోళ్లకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆమె మంత్రి ని వేడుకుంది. మరి ఆ గర్భిణీ స్త్రీ సాయి భవానికి పిండం కిందికి జారకుండా కుట్లు వేసి న్యాయం చేస్తారా.. అలాగే గాలికి వదిలేస్తారా అనే ప్రశ్న వైద్యులకు తలనొప్పిగా మారిందని చెప్పుకోవచ్చు.

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి..

● లాంగ్ పెండింగ్ కేసులు, ఎబ్.బి.డబ్ల్యూ ఛేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి..

● ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్లో మెళకువలు నేర్చుకోవాలి. ● ప్రజలకు అందుబాటులో ఉంటూ, వివిధ రకాల నేరాల గురించి అవగాహన కల్పించాలి.. ● మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన..

● జిల్లా ఎస్పీ. శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.

**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 21 తెలుగు వెలుగు ప్రతినిధి:** మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా ఈ రోజు తేది: 21.08.2025 నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ.. అండర్-ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ మరియు ఎబ్.బి.డబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని అధికారులకు సూచనలు చేశారు. పోక్సో, అత్యాచార కేసులలో వీలైనంత తొందరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, అందుకు భరోసా సెంటర్ సేవలనువినియోగించుకోవాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్లో ఏవైనా సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, నివృత్తి చేసుకోవాలని, ఎన్.బి.డబ్ల్యూ పెండింగ్ కేసులలో సబ్-డివిజన్ పరిదిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పెండెన్సీ తగ్గించాలని అన్నారు. ఎస్.హెచ్.ఓ లు ప్రతిరోజు సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది యోగక్షేమాలు తెలుసుకోవాలని, సిబ్బందికి సమస్యలున్నట్లైతే వెంటనే స్పందించాలన్నారు. మహిళా సిబ్బంది పట్ల మర్యాదగా నడుచుకోవాలని, పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని, వారి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఎస్.హెచ్.ఓ లు తమ పరిధిలో గల అన్ని గ్రామాలను నెలలో ఒకసారైనా సందర్శించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "ఫింగర్ప్రింట్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. నూతన చట్టాలపై సిబ్బంది, అధికారులు అవగాహన కలిగి ఉండాలని, చిన్నపిల్లల్ని విచారించేటప్పుడు చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్లో, సాధారణ దుస్తువులు దరించి, ఫ్రెండ్లీ వాతావరణంలో విచారించాలని అన్నారు. సబ్-డివిజన్ పరిధిలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం" నిర్వహిస్తూ కొత్త వ్యక్తులను గుర్తించాలని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది కలిసి నేరం చేసినట్లయితే, వారిపై గ్యాంగ్ కేసులను నమోదు చేయాలని అన్నారు. గణేష్చతుర్థి,మిలాద్-ఉన్-నబీ పండగలు ఏక కాలంలో వస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా మండల కేంద్రాలలో పీస్ కమిటీ మరియు డిపార్ట్మెంటల్ కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. సబ్-డివిజన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన త్వరితగతిన స్పందించడానికి "క్యూ.ఆర్.టి" (క్విక్ రియాక్షన్ టీం) లను ఏర్పాటు చేయాలని డీఎస్పీలకు సూచించారు. గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని లౌడ్ స్పీకర్స్, మైక్స్ పరిమిత లిమిట్లో, నిర్దిష్ట సమయం వరకే వినియోగించేలా మండప యజమానులకు గైడ్ చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. గంజాయి స్మగ్లర్లపై జిల్లా కేంద్రం నుంచి నిఘా ఉంటుందని, అదేవిధంగా తమ తమ ఏరియాలో గల డ్రగ్ సెల్లర్స్,











డిమాండ్స్ దారులను గుర్తించి కేసులు నమోదు చేయాలని ఎస్.హెచ్. ఓ. లకు సూచించారు. ప్రజలు "హ్యాక్-ఐ" అప్లికేషన్ గురించి తెలుసుకొని అప్లికేషన్ ద్వారా మనకు అవసరమైన సేవలను పొందవచ్చు అని జిల్లా ప్రజలకు సూచించడం జరిగింది. ఆన్లైన్ మోసాలు, మల్టీలెవెల్ మార్కెటింగ్ పై ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని మల్టీలెవెల్ మార్కెటింగ్ నిర్వాహకులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ, పోలీస్ అధికారులం అంటే నమ్మరాదని ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cyber-crime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అన్నీ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్మూనిటీ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా., ఇంటి రక్షణకై ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో ప్రజలకు ఉపయోగపడే, వీధి రోడ్డుకు ఉన్న కెమెరాలను నేను సైతం కెమెరాలుగా జియో ట్యాగ్ చేయించే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం వివిధ కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడేలా వాదనలు వినిపించిన, పి.పి శైలజ, విజయ్ శంకర్ రెడ్డి, సత్యనారాయణ, రాజేశ్వర్ మరియు సూర్ రెడ్డి లను ఎస్పీఅభినందించి, సత్కరించడం జరిగింది. అదే విధంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి, రివార్డ్ లు అందజేశారు. అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ. ప్రతి వెహికిల్ ను రెగ్యులర్ సర్వీస్ చేయించాలని, ఎలాంటి రిపేర్స్ ఉన్న తక్షణమే నివృత్తి చేస్తూ. వెహికిల్ పూర్తి స్థాయిలో కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామారావ్ ఉన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి,సైబర్ క్రైమ్ డియస్పి వేణుగోపాల్ రెడ్డి, డీసీఆర్బీ డియస్పి సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, ఎస్.నాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

● ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గంలోని దమ్మపేట మండలంలోని పెద్దగొల్లగూడెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తూ వారికి అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. భోజనంలో కొత్త మెనూ విధానం కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని ఆదేశించారు. విద్యార్థులకు అసౌకర్యం కలిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** విద్యార్థుల భవిష్యత్తు కోసం కొత్త ఆలోచనలు చేస్తూ స్ఫూర్తిదాయక జ్ఞానం అందించాలనే లక్ష్యంతో చేపట్టి ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో గురువారం నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం సోషల్ వెల్ఫేర్ పాఠశాల, జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కమలాపురం ఆశ్రమ పాఠశాలలో మూడు చోట్ల ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్ద కలలు కనండి వాటిని నెరవేర్చుకోవడానికి కృషి చేయండం, చదువుతో పాటు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణను అలవరచుకుంటే జీవితాన్ని మార్చేస్తాయని పేర్కొన్నారు. మోటివేషన్ స్పీకర్ల కృషిని ప్రత్యేకంగా అభినందించిన ఆయన ఈ కార్యక్రమం జరిగేందుకు సహకారం అందించిన కె లక్ష్మారెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో కొత్త ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు.







హైదరాబాద్ నుండి వచ్చిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థులతో కలసి వారి లో ప్రతిభను వెలికి తీసేలా స్ఫూర్తి కరమైన ప్రసంగాలను అందించారు. మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఆహారం పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం నగరంలోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలోని రోగులకు వారి బంధువులకు ఆహారాన్ని పంపిణీ చేశారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సందర్భంగా క్యాన్సర్ వ్యాధి బాధితులకు వారి 250 కుటుంబాలకు ఆహారం అందిం చారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ ఆయురారోగ్య లతో అష్ట ఐశ్వర్య లతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు.ఇందులో పలువురు విద్యార్థి నాయకులు జోగు కిరణ్, కట్ట శ్రీనివాస్,వై. రాజు, ఏ. దుర్గ ప్రసాద్, మణికంఠ, కే. వెంకట్, బబ్లు, భరత్, లోకేష్, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ కాలనీలో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలిం చారు. కాలనీ లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీలలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్, హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచినీటి వంటి సమస్యలు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గానిమాకుగాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరా లాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ

**● గౌడులకు రిజర్వేషన్ వల్ల గీత కార్మికులకు ప్రయోజనమేమీ లేదు కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలి..**

**మహబూబాబాద్:-ఆగస్టు 21:** వృత్తి దారుల భవన్.గోల్కొండ ఎక్స్ రోడ్, రిసాల గడ్డ, హైదరాబాద్.గీత కార్మికుల ఉపాధి ని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ .గౌడులకు రిజర్వేషన్ వల్ల గీత కార్మికులకు ప్రయోజనమేమీ లేదు కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలి..మేకపోతుల వెంకటరమణ,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుఈరోజు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,రాష్ట్ర గౌరవ సలహాదారులు భూపతి వెంకటేశ్వర్లు,పెద్ది వెంకట రాములు తో కలిసి మేకపోతుల వెంకటరమణ ప్రెస్ మీట్ లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుంది అన్నారు.15% గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల కొంతమంది గౌడు లకు ఉపయోగపడుతుంది తప్ప కల్లుగీత వృత్తి చేసే వాళ్లకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.మద్యం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని కల్లుగీత కార్మిక సంఘం మరియు గౌడ సంఘాలు ఆందోళన చేయగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చొరవతో గత టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15% రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15% ఇచ్చారు అది కూడా గతంలో వలె గౌడులకె ఇస్తామంటున్నారు. ఏ ప్రయోజనం కోసం రిజర్వేషన్స్ ఇచ్చారో అది నెరవేరదు అన్నారు. అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామీ ప్రకారము 25% ఇవ్వాలి. అది కూడా కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అభివందనములతో....బెల్లంకొండ వెంకటేశ్వర్లు.కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



# విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు**



**మరిపెడ :- ఆగష్టు 21:** యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ మానుకోట జిల్లా వ్యాపితంగా వివిధ మండలాల్లో ఎంఈఓ లు ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ ఆశ్రమ పాఠశాల గురుకులం పాఠశాలలో ప్రైమరీ స్కూల్లో మారుమూల గ్రామాల్లో తండాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడం వలన విద్యార్థుల సమస్యలు నేరుగా తెలుసుకోవచ్చని వీరబాబు మాట్లాడుతూ అన్నారు స్వయంగా ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులతో నేరుగా మాట్లాడాలని వారు అన్నారు మధ్యాహ్నం భోజనం తరగతి గదులు మౌలిక వసతులు అనేక అంశాల పైన విద్యార్థులతో నేరుగా విద్యాశాఖ అధికారులు మాట్లాడితే సమస్యల పరిష్కారం వేగవంతంగా జరుగుతాయని వీరబాబు అన్నారు అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటు న్నారని వారు మాట్లాడుతూ అన్నారు మూడు రోజుల్లో విద్యాశాఖ అధికారులు పాఠశాలని ఆకస్మికతనిఖీలు చేయకపోతే సమస్యలు ఉన్న విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహిస్తామని వీరబాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు సరిత మౌనిక ప్రియాంక స్వరూప లహరి ప్రీతి సందీప్, క్రాంతి నవీను సుదీర్ వెంకట్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మహా ముత్తారం, ఆగస్టు 21 :** మహాముత్తారం మండలంలోని వజినేపల్లి సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ మమత అన్నారు. గ్రామం లోని 56 మందికి ఓపి చూసి, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి , మందులు పంపిణి చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగాలని అన్నారు. ఇంటి చుట్టూ దోమలు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవీందర్ పంచాయతీ కార్యదర్శి సమ్మరాజు , ఏఎన్ఎం మంజుల ఆశవర్కర్లు నిర్మల , విజయ, వెంకటమ్మ , రజిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం



**భూపాలపల్లి,ఆగష్టు 21:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులను, జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు గడ్డం గ్యానేశ్వర్, రాష్ట్ర సహాధ్యక్షులు దాస్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర కోశాధికారి ధనరాజ్ ల అధ్వర్యంలో ఐడిఓసీ సమావేశపు మందిరంలో నిర్వహించిన ఎన్నికలలోజయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బండారి శంకరయ్య, సహా అధ్యక్షులుగా అల్లెన్ విజయ్, ప్రధాన కార్యదర్శిగా గోపిరెడ్డి విజయ్ కుమార్, కోశాదికారిగా సి. హెచ్. పవన్ సాయి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిందని రాష్ట్ర ప్రస్తుత అధ్యక్షులు దాస్య నాయక్ ప్రకటనలో తెలియజేశారు.గురువారం జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం కార్యవర్గం యొక్క ప్రొసీడింగ్ కాపీని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు అందజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినూత్న నిరసన



**మంథని,ఆగస్టు 21:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ద కాలం దాటిన కూడా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది.ఈ విషయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఉద్యమకారుల ఊసే లేకుండా కొనసాగించిందని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారుల డిమాండ్ లను నెరవేరుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి ఎలక్షన్ హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని అప్పటి త్యాగాలను,పోరాటాలను గుర్తు చేశారు.ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్ద ఎన్ని సార్లు గోడు వెళ్ళబోసుకున్న పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి గురువారం రోజున పోస్టు కార్డుల ద్వారా వారి నిరసన తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం రోజున ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల సునీల్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయ్ కుమార్,నియోజకవర్గ ఇన్చార్జి గోగుల రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు గుర్రం దేవేందర్,దేవర్ల విజయకుమార్,ఎండి సర్వర్, కోసినేని రమేష్,కాజీపేట సాంబయ్య తదితరులు పాల్గొన్నారు..

## పిల్లల అనారోగ్య సమస్యపై జిల్లా అధికారులు తనిఖీ



**భూపాలపల్లి, ఆగష్టు 21:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల కస్తూర్బా గాంధీ స్కూల్లో 8 మంది పిల్లలకు వైరల్ ఫీవర్స్ వచ్చినట్లు పిహెచ్సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి చెప్పారు. ఇందులో నలుగురు పిల్లలకు జ్వరంతో వాంతులు వచ్చినట్లు చెప్పారు. కస్తూర్బా స్కూల్లో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, గురువారం స్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ చెప్పారు. కాగా సోషల్ మీడియా గ్రూపుల్లో ఫుడ్ పాయిజన్ జరిగిందని వస్తున్న సందేశాలపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం కోసం జిల్లా విద్యాశాఖధికారి రాజేందర్, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి సునీత, మొగులపల్లి ఎస్సై అశోక్ హుటాహుటిన పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్కూల్ ఎస్ ఓ శైలజను వైరల్ ఫీవర్స్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. సోషల్ మీడియా గ్రూపులో ఫుడ్ పాయిజన్ అయినట్లు వస్తున్న మెసేజిలు ముమ్మాటికీ అవాహస్తమని, పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందోద్దని డిఈఓ రాజేందర్ సూచించారు. హొటళు నుండి తెచ్చే ఆహార పదార్థాలు అనుమతించొద్దని ఎస్ఓ ఆదేశించారు.

# మా జాతి బిడ్డ..!

**● మా గర్వకారణం..!! ● చింత రమేష్ పదోన్నతిపై టి.డబ్ల్యూ.జే.ఎ హర్షం..!!**



**మహబూబాబాద్:-ఆగష్టు 21:** బిఓ వైపు టి.డబ్ల్యూ.జే.ఎ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకారం... మరోవైపు తమ జాతి బిడ్డకు లభించిన పదోన్నతి! ఈ రెండు శుభ సందర్భాలను పురస్కరిం చుకుని ఆనందోత్సాహాల మధ్య ఓ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్... డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ అఫ్ హస్పిటల్ సర్వీసస్ గా ఉన్నత బాధ్యతలు స్వీకరించిన చింత రమేష్‌ను మనసారా అభినందించి, శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్న అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు...ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా రమేష్ అందించిన సేవలే, ఈ రోజు ఆయన్ని ఈ ఉన్నత స్థానంలో నిలబెట్టాయని కొనియాడిన జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్...ఈ అభినందనలకు కృతజ్ఞతలు తెలుపుతూ, తన విధులను మరింత అంకితభావంతో నిర్వర్తిస్తానని పేర్కొన్న చింత రమేష్.... ఈ కార్యక్రమంలో పాల్గొన్న.., రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్ వాసం, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గుగులోత్ మహేందర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గూగుల్ శ్రీనివాస నాయక్, జిల్లా కోశాధికారి బాలునాయక్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తేజావత్ శ్రీనివాస్ మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు భూక్య మోహన్ నాయక్, శాంతి కుమార్ తదితరులు...

## కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయల ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**కొమ్ములవంచ,ఆగష్టు 21:** డోర్నకల్ నియోజకవర్గ,నరసింహులపేట మండలంలోని కొమ్ములంచ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ సలుగు నాగన్న గారి మాతృమూర్తి సలుగు జయమ్మ ఇటీవల మరణించగా, నేడు వారిఉ నివాసానికి చేరుకొని జయమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,5000/- రూపాయల ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి,డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు, శ్రీమతి సత్యవతి రాథోడ్ లికార్యక్రమంలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ జటోత్ దేవేందర్, డొంకేన రామన్న,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,సలుగు నరసయ్య,మాజీ ఎంపిటిసి లింగ నాయక్,మాజీ సర్పంచ్ లు హెూలీ,వంశీ,యాకన్న, మాజీ ఉప సర్పంచ్ రాముగౌడ్, యాకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా రక్తదానం




**ప్రొద్దుటూరు ఆగష్టు 21:-** విశ్వ బంధుత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న రక్తదానం నిర్వహిస్తున్నామని బ్రహ్మకుమారీలు శివ లక్ష్మి, హిమబిందు తెలిపారు. గురువారం స్థానిక బొల్లవరం లోని విశ్వ సద్భావన (ఓం శాంతి) భవన్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ యోగిని ప్రకాశమణి దాదీ 18వ పుణ్య స్మృతి సందర్భంగా ఈ నెల 25వ తేదీ ప్రపంచ వ్యాప్తంగా విశ్వ బంధుత్వ దినోత్సవంగా నిర్వహించనున్న నేపథ్యంలో 23వ తేదీ శనివారం ఓం శాంతి భవన్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు డిఎస్పీ పూతి భావన, తహసీల్దార్ గంగయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు పాల్గొంటారని తెలిపారు. కావున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీ పుల్లారెడ్డి, వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మిదేవి పాల్గొన్నారు.

## వెంకటరమణ భౌతిక కాయానికి నివాళు లర్పించిన యూత్ ఐకాన్ వినయ్ కుమార్




**రాయచోటి ఆగస్టు 21:-** సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు తండ్రి అబ్బవరం వెంకట్ రమణ భౌతికకాయానికి యూత్ ఐకాన్ వినయ్ కుమార్. గురువారం గాలివీడు రోడ్ లోని ఎగువ అబ్బవరం నందు వారి నివాసంలో భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులుని, మధుని అలానే వారి తల్లి ని పరామర్శించి మాట్లాడి ప్రగాఢ సంతాపం తెలపడం జరిగింది .వినయ్ కుమార్ మాట్లాడుతూ వెంకటరమణ మరణం వల్ల ఏర్పడిన లోటు ఎప్పటికీ తీరదని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో సంజయ్, శ్రీకాంత్ , హుస్సేనన్, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది .

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా




**రాయచోటి ఆగస్టు 21:-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్బాషా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ... మైనార్టీల అభివృద్ధి కె అనేక రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారని తెలిపారు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం లో మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని వారి అభ్యున్నతికి అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రి ని కోరారు..

## మానవత శాంతి ర్యాలీ



**గాలివీడు ఆగస్టు 21:-** మానవత శాంతిర్యాలీలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నవి అందులో భాగంగా గాలివీడు మానవతా సంస్థ గురువారం నాడు శాంతి ర్యాలీ నిర్వహించడమైనది. ఈ ర్యాలీ స్థానిక అన్నమయ్య సర్కిల్ నుండి మొదలై హై స్కూలు, పావని సర్కిల్, బస్టాండు పోలీస్ స్టేషన్ వరకు జరిగినది. బస్టాండ్లో మానవహారం ఏర్పాటుచేసి మానవతా ప్రముఖులు ప్రసంగించడమైనది. ఈ కార్యక్రమంలో మానవతా కార్యక్రమం ఆవిర్భావము సంస్థ ఆశయాలు సంస్థ, చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి గ్రామ పెద్దలు ముఖ్య అతిథులు వివరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రీజినల్ కన్వీనర్ వెంకట్రాం రెడ్డి, రాయచోటి మానవతా అధ్యక్షులు జయరాం రెడ్డి, గాలివీడు మానవతా సంస్థ చైర్మన్ సుబ్బారెడ్డి, కన్వీనర్ శివారెడ్డి, అధ్యక్షులు చంగల్ రాజు, కార్యదర్శి శంకర, డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, దామోదరయ్య, డాక్టర్ నరసింహులు, మానవతా సభ్యులు, స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు, గౌతమ్ స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ట స్థాపన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ ఆగస్టు 21:-** పులివెందుల మున్సిపాలిటీ లోని కె వేలంవారిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ సీతారామ, లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టాపనతో పాటు హెూమ కార్యక్రమాలను నిర్వహించి సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని వేద పండితులు వేదమంత్రాల మధ్య ఘనంగా కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులందరూ పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని, సీతారాముల అభిషేక అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు స్వామివారికి కాయ కర్పూరాలను భక్తిశ్రద్ధలతో సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పత్తికొండ, కర్నూలు ఆగష్టు 21:-** ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం కృష్ణగిరి మండల కేంద్రంలోని ఆముదం పంటను పరిశీలించి, ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆముదం పంటను పరిశీలిస్తూ ఆముదం పంట పండిస్తున్న రైతు మధు తో మాట్లాడుతూ ఆముదం పంటకు ఎకరానికి ఎంత పెట్టుబడి పెడుతున్నారు,ఎకరానికి ఎంత లాభం వస్తుందని రైతును అడిగి తెలుసుకున్నారు.మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు ఈ క్రాప్ బుకింగ్ చేశారని కలెక్టర్ వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పంట నష్టం ఎన్యూమరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. యూరియా కి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి



తెలుసుకున్నారు. రైతులు భూసార సంరక్షణకు వీలుగా నానో యూరియాను వాడాలని కలెక్టర్ సూచించారు.**జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించండి** జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించి, రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు.ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న బ్రహ్మానందరెడ్డి అనే రైతు పొలాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, ఎన్ని ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి సంవత్సరానికి రైతులకు ప్రభుత్వం హెక్టార్ కు 5,250 రూపాయల సబ్సిడీ ఇవ్వడంతో పాటు అదే విధంగా అంతర పంటలు వేసుకునేందుకు 5,250 రూపాయలు మంజూరు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అందుకు సంబంధించిన డబ్బులు జమ అయ్యాయా అని కలెక్టర్ రైతును అడిగి తెలుసుకున్నారు.నిధులు జమ అయ్యాయని రైతు తెలిపారు.కృష్ణగిరి మండలంలో ఇప్పటివరకు ఎన్ని ఎకరాలలో ప్లాంటేషన్ చేయించడం జరిగిందని కలెక్టర్ హార్టికల్చర్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.30 హెక్టార్లలో సాగు చేశామని హార్టికల్చర్ అధికారి తెలిపారు.రైతులు పత్తి,కంది, మినుము, పెసర తదితర పంటలతో అంతర పంటల సాగు చేసుకోవాలని సూచించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ ఉమ్మడి జిల్లాలో ఉన్న 68 చెరువులకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నీరు అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ సమీపంలో ఉన్న ఒక రైతు పొలం నుండి పైప్ లైన్ వేసినట్లయితే 200 ఎకరాల పొలం సాగులోకి వస్తుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కొంతమంది రైతుకు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఒకసారి ఈ అంశాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ ప్రసాద్, ఎంపిడిఓ మోహన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మహేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పతికొండ, క్రిష్ణగిరి కర్నూలు ఆగస్టు 21:-**పదవ తరగతిలో ఉత్తీర్ణత ఉన్నత విద్యకు పునాది అని, పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం కృష్ణగిరి మండల కేంద్రం లోని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ముందుగా టీచర్లతో సమావేశం అయ్యారు.బోధన ఎలా చేస్తున్నారు, ఎంత మంది ఉపాధ్యాయులున్నారు అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.హాజరు పట్టికను పరిశీలించారు.21 మంది సిబ్బంది ఉన్నారని, కంప్యూటర్ టీచర్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్ట్ లు ఖాళీ గా ఉన్నాయని ప్రిన్సిపల్



తెలిపారు.ఈ పోస్టులను భర్తీకి ఉన్నతాధికారులకు పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.పదవ తరగతిలో గత ఏడాది 86 శాతం ఉత్తీర్ణత సాధించారని, 14 శాతం ఎందుకు సాధించలేపోయాం అని విశ్లేషించుకుని, ఈ ఏడాది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి పెట్టాలన్నారు.ఏ సబ్జెక్ట్ లో ఎక్కువ ఫెయిల్ అయ్యారో, ఆ సబ్జెక్ట్ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం వంట గదిని పరిశీలించారు.గుడ్లపై రంగులు లేకపోవడంతో ఎందుకు రంగులు లేవని అధికారులను ప్రశ్నించారు.మోడల్ స్కూల్ లకు సరఫరా చేసే గుడ్ల కు రంగులు ఉండవని ఉపాధ్యాయులు వివరించారు.గుడ్ల సైజ్, నాణ్యత ను మండల విద్యా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు రుచిగా, శుచిగా భోజనం అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో సంభాషించారు. బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.పదవ తరగతి లో ఉత్తీర్ణత ఉన్నత విద్యకు పునాది వేస్తుందని, మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మలా కుమారి, ఎం ఈ వో మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మహెూత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా 49వ వినాయక చవితి మహెూత్సవాలు

**ప్రొద్దుటూరు ఆగష్టు 21:-** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో నిర్వహిస్తున్న గణపతి మహెూత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఘనంగా 49వ వినాయక చవితి మహెూత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ అధ్యక్షుడు మారెళ్ల మల్లికార్జున రావు తెలిపారు. గురువారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 48 సంవత్సరాలుగా గణపతి మహెూత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివాలయంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వైభవోపేతంగా నిర్వహిస్తున్న తరహాలోనే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఉత్సవాలలో భాగంగా 27వ తేదీ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆపరేషన్ సింధూర్ విజయ గణపతి ప్రాణ ప్రతిష్ఠ, మధ్యాహ్నం




చిత్రలేఖనం పోటీలు, రాత్రి దైవ భక్తి గీతాల పోటీలు, 28వ తేదీ మధ్యాహ్నం క్విజ్ పోటీలు, శ్రీమన్నారాయణ కోలాట భక్తబృందం, 29వ తేదీ మధ్యాహ్నం ముగ్గుల పోటీలు, రాత్రి గరుడ గమన కోలాట భక్తబృందం వారి కోలాటం, 30వ తేదీ మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం వేదాంత గీత శివం ఫౌండేషన్ అధ్యక్షులు గురు దక్షిణామూర్తి ఉపాసకులు ఆచార్య అభినవ శంకరానంద స్వాముల వారి ధార్మిక ప్రవచనం, 31న మధ్యాహ్నం తిరుమంజన సేవ, సాయంత్రం స్టార్ మహిళ, క్విజ్, రాత్రి గణపతి లడ్డూ లక్కీ డిప్ ద్వారా లడ్డూ పంపిణీ, 1వ తేదీ నిమజ్జనం కామనూరు గోశాల వద్ద కుందూ నది లో నిమజ్జన గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి అట్లా నరసింహారెడ్డి, కోశాధికారి తెల్లాకుల వీర సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు చంద్ర గుప్తా, చంద్రశేఖర్ లింగయ్య, సహాయ కార్యదర్శి రాంపుల్లయ్య, దొంతు ఓబులేసు, నిర్వాహక కార్యదర్శులు టి. సుధీర్ నాయుడు, గోనా ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, సేతు రావు, ఆహ్వాన పత్రిక కన్వీనర్లు వజ్రం శెట్టి రమేష్ బాబు, సురేష్, సుబ్బారావు, సభ్యులు సురేంద్ర, సుబ్బారామయ్య, శివశంకర్ రెడ్డి, వీరదేశిక్ చరణ్ పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పింఛన్లు తొలగించడం చాలా దారుణం

- రాష్ట్రవ్యాప్తంగా 1,లక్ష 8,000 పింఛన్లు తొలగింపు
- వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్

**పులివెందుల అర్బన్ ఆగస్టు 21:-** దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని పులివెందుల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ తెలిపారు. 30 సంవత్సరాల నుంచి తీసుకున్న పింఛన్లు కూడా ఎందుకు రి వెరిఫికేషన్ చెయ్యవలసిన అవసరం ఏముంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లు ఈ సంవత్సరం జనవరి నుండి రి వెరిఫికేషన్ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే అయితే ఈనెల 10వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లు ఇచ్చారు అని ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 8000మంది పింఛన్లు తొలగించారని అన్నారు ఎంతోమంది అనర్హులు సైతం అర్హులుగా ధ్రువీకరించినట్లుగా నోటీసు అందజేశారు అన్నారు మరి కొంతమంది తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ని. దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుంది అని చాగలేటి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు అర్హులైన దివ్యాంగులు పింఛన్లు ఇస్తాము అని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత కలిగిన ఎంతోమంది దివ్యాంగుల పింఛన్లు తొలగించడం తీవ్ర అన్యాయం అని అన్నారు రీ అసెస్మెంట్ ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులకు అందని పక్షంలో ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో. సునీల్,చాగలేటి రామసుబ్బయ్య కు ప్పాలపల్లి ఈశ్వర్.వీర పుల్లయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
22 ఆగస్టు 2025



# చెన్నూరులో డ్రైనేజీ స్లాబ్ బిల్లలు దెబ్బతిన్నాయి

### డ్రైనేజీలోకి బిల్లలు కుంగిపోవడంతో వెళ్ళని నీరు



**చెన్నూరు ఆగస్టు 21:-** చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో చెన్నూరు కొత్త రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వనం వీధి నుంచి పెన్నా నదిలోకి మూడేళ్ల కిందట డ్రైనేజీ నిర్మించారు. చెన్నూరు కొత్త రోడ్డు నుంచి ఇరువైపులా వనం వీధి రోడ్డు వరకు డ్రైనేజ్ ఏర్పాటు చేశారు అక్కడి నుంచి వనం మీదుగా పెన్నా నదిలోకి సింగల్ డ్రైనేజీ నిర్మించారు. డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపించడంతో డ్రైనేజీ పై భాగంలో స్లా బ్ బిల్లలు ఏర్పాటు చేశారు కానీ వీటిలో నాణ్యత సరిగా లేకపోవడం వలన దెబ్బతింటూ వచ్చాయి. వనం వీధి రోడ్డులో చాలావరకు దెబ్బతిని స్లాబ్ బిల్లలు డ్రైనేజీలో పడ్డాయి దీని కారణంగా వర్షపు నీరు డ్రైనేజీలో సక్రమంగా వెళ్లడం లేదు. కొత్త రోడ్డు నుంచి వనం వీధి వరకు డ్రైనేజీ స్లాబ్ బిల్లలు దెబ్బతిన్నాయి. దెబ్బ తిన్న స్థానంలో వాటిని తొలగించకుండా అలాగే వదిలేశారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు కానీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. ఇలాగే కొనసాగితే చాలాచోట్ల పూర్తిగా స్లాబ్ బిల్లలుదెబ్బతినేఅవకాశాలున్నాయి.

# అన్ని విధాల పెద్ద దర్గాను అభివృద్ధి చేస్తాం


### - సీఎంకు వినతి పత్రం



**కడప ఆగస్టు 21:-** కడప నగరంలోని ప్రసిద్ధి చెందిన అమీన్ దర్గా పీఠాధిపతి హాజ్రాత్ కె ఎస్ ఎస్ అరిఫుల్లాహ్ హుస్సేని, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, కమలాపురం పుత్త ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ల తో కలిసి నిన్న దినం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి పెద్ద దర్గా అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్గా అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారన్నారు.దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

### - పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి




**కడప ఆగస్ట్ 21:-**ఇంటర్ నెట్, సోషల్ మీడియా వినియోగంపై విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని బద్వేలు పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం బద్వేలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ లో విద్యార్థులకు పి.ఎస్.ఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ నెట్ ద్వారా ఎంత మంచి జరుగుతుందో అంతే స్థాయిలో చెడుకు కూడా అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంపై అప్రమత్తంగా ఉండా లని సూచించారు. చదువులు, నైపుణ్యాలు నేర్చుకునే దశలో, సామాజిక మాధ్యమాల వలలో చిక్కుకుంటే భవిష్యత్తు నష్టపో వాల్సి వస్తుందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు బిడ్డ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మద్దతు అవసరం

### ● కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు ఆగస్టు 21:-** దేశ ఉప రాష్ట్రపతి రాజీనామా నేపథ్యంలో జరగనున్న నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష స్పందించారు. ఇండియా కూటమి తరపున రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదించిన నేపథ్యంలో, ఆయనకు అన్ని పార్టీల మద్దతు లభించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు .పాత్రికేయుల సమావేశంలో ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, సుదర్శన్ రెడ్డి అత్యున్నత న్యాయస్థానాల్లో చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన అనుభవం కలిగిన వ్యక్తి. అలాంటి నాయకత్వం కలిగిన అభ్యర్థిని మన ఎంపీలు గెలిపించడం దేశానికీ, రాష్ట్రానికీ ఎంతో అవసరం అని అన్నారు.అలాగే ఆయన, పార్టీలకు వర్గాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పార్టీలు తెలుగు బిడ్డ అయిన సుదర్శన్ రెడ్డిని ప్రోత్సహించాలని కోరారు.కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాలకు, మతాలకు మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది. దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి, అలాగే మాజీ ముఖ్యమంత్రి కూడా ఆలోచించి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలి అని ఇర్ఫాన్ భాష అభిప్రాయపడ్డారు.

# రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### 65 సంత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్ధకే రేషన్

### డీలర్ల సమావేశంలో తహాశీల్దార్ మునివేలు



**బొమ్మనహాళ్ ఆగస్టు 21:-** చౌక డిపోల డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి.ప్రతి వినియోగదారులకు నిత్యావసర రేషను సక్రమంగా అందించాలని. మండల తహాశీల్దార్ మునివేలు తెలిపారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చౌక దుకాణాల నిర్వహకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మునివేలు మాట్లాడుతూ.ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ షాపులను తెరచి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముందుగానే 65 సంత్సరాలు దాటిన వృద్దులకు బియ్యాన్ని డీలర్లు ఇంటికి వెళ్లి అందించాలన్నారు.ఇంకాను మిగిలిపోయిన లబ్ధిదారుల.ఈ కేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం వినియోగదారులకు సేవలు అందించాలన్నారు, వినియోగదారుల నుంచి తమకు ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తగా చౌక దుకాణాలను నిర్వహించుకోవాలని సూచించారు.తహాశీల్దార్ మునివేలు.ఎంపీడీవో విజయభాస్కర్,సి.ఎస్.డి.టి, సీనియర్ అసిస్టెంట్,స్టోర్ డీలర్స్ సంఘం అధ్యక్షుడు.పయ్యావుల మోహన్.వివిధ గ్రామాల స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమం




**కడప ఆగస్ట్ 21:-** ఈగల్' (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్‌మెంట్) అధికారులు విద్యార్థులకు మాదక ద్రవ్యాల అనర్ధాలను గురించి అవగాహన కల్పించారు. బుధవారం ఒంటిమిట్ట లోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో కొందరు వ్యక్తులు వినియోగిస్తున్న డ్రగ్స్ వల్ల వ్యక్తిగత, కుటుంబ, సమాజ స్థాయిలో కలిగే దుష్ప్రభావాలు వివరించారు.కార్యక్రమంలో ఎన్.డి.పి.ఎస్చట్టాల చట్టంలోని కఠిన శిక్షలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు స్థానికులకు, ఇంటి సమీపం లేదా పాఠశాల చుట్టుపక్కల ఏమైనా డ్రగ్స్ దుర్వినియోగం లేదా గంజాయి విక్రయాలను గుర్తించినట్లయితే టిటోల్ ఫ్రీ నెంబర్ 1972కి కు సమాచారం అందించమని సూచించారు.**ప్రతిజ్ఞ మరియు సామాజిక బాధ్యత:**విద్యార్థులు, ఉపాధ్యాయులు మాదక ద్రవ్యాల నివారణలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. సమాజానికి బాధ్యతాయుత పౌరులుగా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ZPH స్కూల్ హెడ్ మాస్టర్ రమా నిరంజనమ్మ, పాఠశాల ఈగల్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, నార్కోటిక్సెల్ నుండి మల్లయ్య, ఈగల్ టీం నుండి అయూబ్ ఖాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు డాక్యుమెంట్ల ధృవీకరణకు హాజరుకావాలి

### ● జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్




**కడప ఆగస్ట్ 21:-** కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు గమనికకానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు 25వ తేదీ, 26 వ తేదీల్లో ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలిగత డిసెంబర్ మరియు జనవరి నెలలలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డి.టి.సి)లో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరైన అభ్యర్థుల్లో, సివిల్ మరియు APSP విభాగాల్లో SCT-PCలుగా తుది రాత పరీక్షలో ఎంపికైన పురుష మరియు మహిళా అభ్యర్థులు, 25 వ తేదీ సోమవారం, 26 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.**అభ్యర్థులు తీసుకురావలసిన ధృవీకరణ పత్రాలు** 1) అభ్యర్థులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషనుతో జతపర్చిన ధృవీకరణ పత్రాలు అన్నియు ఒరిజినల్ సర్టిఫికెట్స్.2) పై అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు,3) ఇటీవల తీయించిన ఆరు పాస్ పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.4)తదుపరి హాజరైన అభ్యర్థి అటెస్టేషన్ ఫారం నందు పూర్తి వివరాలు పొందుపరిచిన తర్వాత గెజిటెడ్ అధికారితో ధృవీకరణ చేయంచడం తప్పనిసరి.

# చెన్నూరు కొండపేట మధ్య పెన్నా నది వంతెన పైనుంచి చేపల వేట

### పెన్నా నదిలో ఎగువ భాగానికి సోమశిల


### జలాశయం నుంచి చాపలు కుప్పలు కుప్పలు పరుగులు



**చెన్నూరు ఆగస్టు 21:-** పెన్నా నది ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు నీటితోపాటు శ్రీశైలం జలాశయం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి కుందునదికి వదులుతున్న వరద నీరు. గండికోట మైలవరం జలాశయం నుంచి భారీగా వరద నీరు రావడంతో చెన్నూరు వద్ద పెన్నా నది పర్వాళ్లు తొక్కుతున్నది. వచ్చిన నీరంతా సోమశిల జలాశయంలోకి చేరుతుండడంతో జలాశయంలో ఉన్న చేపలు కొత్త నీటికి ఎగువ భాగానికి చాపలు రావడం తెలిసిందే. పెన్నా నదిలో విస్తారంగా చేపలు ఎగురుతుండడంతో ఇదే అదనుగా భావించిన కొందరు చేపలు పట్టేవారు వివిధ పద్ధతుల్లో చాపలు ను వేటడం మొదలుపెట్టారు. చెన్నూరు కొండపేట పెన్నా నది వంతెన పైనుంచి విశాలమైన వలలు తయారుచేసి వాటిని తాళ్ల ద్వారా నదిలేకివదులుతున్నారు. దీని కారణంగా చాపలు అవలలో చిక్కుకుంటున్నాయి. మరికొందరు కోడి మాంసం వ్యర్థాలు. ఎరలు గాలాలకు ఉపయోగించి చేపల వేట ప్రారంభిస్తున్నారు. వివిధ దేశాల నుంచి వలస వచ్చిన పక్షులు కూడా నదిలో చేపల వేట ప్రారంభించాయి. పెన్నా నదిలో తేలాడుతున్న చేపలను వెంటాడి పక్షులు తమ ఆహారంగా వినియోగించుకుంటున్నాయి. సోమశిల నుంచి చాపలు ఎగువ భాగానికి పాకుతూ ఉంటాయి. ఇలా చెన్నూరు మీదుగా ఆధునిమాయపల్లి ఆనకట్ట నుంచి కుందూ నది కి పెన్నా నది ఎక్కువ భాగానికి చాపలు ఎగబడుతున్నాయి.

# ఇది ప్రజాస్వామ్యమా? లేక బీజేపీ నియంతృత్వమా?"

### ● డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి




**కడప ఆగస్టు 21:-** ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మంత్రులను తీవ్రమైన ఆరోపణలపై అరెస్టు చేస్తే వారిని పదవుల నుండి తొలగించడానికి ప్రతిపాదించబడిన చట్టం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి తప్ప మరొకటి కాదు.కాంగ్రెస్ పార్టీ ఈ నియంతృత్వ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు చెప్పినట్టుగానే, చట్టం పేరుతో నియంతృత్వం రాబోతోందని ఆయన హెచ్చరించారు. నేడు బీజేపీ అదే చేస్తుంది.బి జె పి ప్రభుత్వం బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తుంది. బిజెపి ప్రభుత్వం వాళ్ల ఇష్టానుసారంగా భారత రాజ్యాంగాన్ని రూపుమాపుతున్నారు.ఇది పూర్తిగా అప్రజాస్వామికం.మన ప్రజాస్వామ్యంలో, "దోషిగా నిరూపించబడే వరకు నిర్దోషి" అనే సూత్రం న్యాయానికి పునాది. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధం. మేము ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక అరాచక పాలనలో ఉన్నామా అనే విధంగా బిజెపి పాలన ఉంది.ఈ బిల్లు న్యాయం గురించి కాదు, ఇది రాహుల్ గాంధీ వంటి నాయకులను లక్ష్యంగా చేసుకోవడం మరియు ఎన్నికైన ప్రభుత్వాలను బలహీనపరచడం గురించి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి క్రూరమైన చర్యలను వ్యతిరేకిస్తుంది. నిరంకుశ పాలన నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంది.కాంగ్రెస్ కు పెరుగుతున్న బలం మరియు పొందుతున్న ప్రజల మద్దతును చూసి బిజెపి భయపడుతుంది. అందుకని బిజెపి ఇటువంటి చట్టాలను తీసుకొని వస్తుంది. రాబోయే ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధానమంత్రి అవుతారు మరియు ఇటువంటి నిరంకుశ పాలనను అంతమొందిస్తారన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం

### పర్యావరణ పరిరక్షణకు చేయూతనిద్దాం: జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి



**కడప ఆగస్టు 21 :-** సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత గా చేయూతను అందిద్దామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి విశిష్ఠతను కాపాడేందుకు మనమందరము సమిష్టిగా కృషిచేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చునన్నారు. సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు ఒక చిహ్నమే గాక.. ఖర్చుకూడా తగ్గి ఆర్థికంగా కూడా కొంత వెసులుబాటు కలుగుతుందన్నారు. మనమందరము వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా. జరుపుకుందామన్నారు. మన చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందామనీ అన్నారు.చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు.వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు విషపదార్థాల వినియోగం వలన జలవనరులు కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. వీటి వలన జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనం పై ప్రభావము కలుగుతుందన్నారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వలన ఊపిరితిత్తులతో పాటు, చర్మ, రక్త, కంటి సంబంధ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమలను వినియోగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.చేయకూడనివి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాలు వుంటాయని కనుక ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీని మానేద్దాం.కృత్రిమ రంగులలో కాడ్మియం, పాదరసం, ఆర్సెనిక్, తగరము, కార్బన్ వంటి రసాయనాలు ఉండటం వలన జలవనరులు కలుషితమవుతాయి.విగ్రహాల అలంకరణకు ప్లాస్టిక్, థర్మోకోల్ వంటి వస్తువులు వాడటం వలన జలవనరులు కలుషితమవుతాయి. చేయవలసినవి మట్టితో చేసిన ప్రతిమలను వాడుదాం.విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను, ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార వంటి పదార్థాలను వినియోగిద్దాం. భూమిలో కలవని వ్యర్థాలను చెరువులు, సరస్సులలో కలవకుండా చూద్దాం.పండుగ రోజులలో లౌడ్ స్పీకర్ల వాడకాన్ని నిబంధనలకు లోబడి వినియోగ్గిద్దాం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# అందుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల టౌన్ ఆగస్టు 21:-** పులివెందుల లోని శ్రీనివాస థియేటర దగ్గర గల వీర నారాయణమ్మ అందుల ఆశ్రమంలో వేముల గ్రామానికి చెందిన నారు బోయిన ఈశ్వరమ్మ 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నారు బోయిన గంగాధర్ యాదవ్ (లైబ్రరీ గంగాధర) నారుబోయిన ఆంజనేయులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 30 మంది వృద్ధులు దివ్యాంగులు పాల్గొన్నారు నిర్వాహకులు రామ్మోహన్ మాట్లాడుతూ అన్నదానం చేయడం మహా పుణ్య కార్యక్రమం అని తెలిపారు ఈ కార్యక్రమంలో వేముల మాజీ సర్పంచ్ నాగేశ్వరమ్మ. మస్తానయ్య శామీర్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శాఖమూరి మల్లికార్జునరావుని పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు



**నందిగామ ఆగస్ట్ 21:-**ఏపిఎంపీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిగామ వాస్తవ్యులు (ఆంధ్రజ్యోతి రిపోర్టర్) శాఖమూరి మల్లికార్జునరావు మాతృమూర్తి శాఖమూరి కోటేశ్వరమ్మ ఇటీవల కొద్దిరోజుల క్రితం స్వర్గస్తులైనారు ఏపీఎంపీఏ నాయకులు పసుపులేటి చైతన్య, బొడ్డు విజయ్ బాబు, పామర్తి సత్య, ఉయ్యూరు వెంకట్, మల్లాది తిరుపతిరావు లు మల్లికార్జునరావు ని గురువారం పరామర్శించి కోటేశ్వరమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు తల్లి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా**



**వేముల ఆగస్టు 21:-**విద్యార్థులు తమ విద్యాభ్యాసం నుంచి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ముఖ్యంగా ప్రభుత్వం పిల్లల సహాయార్థం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ను ఉపయోగించుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా తెలిపారు.గురువారం చాగలేరు,దుగ్గన్నగారిపల్లి స్కూల్ నందు విద్యార్థులకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి అవగాహన కల్పించారు.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఏమైనా స్కూల్లో గాని సమాజంలో గాని తమకు ఎదురవుతున్న సమస్యలను 1098 తెలపడం ద్వారా వెంటనే సంబందిత ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని విద్యార్థులు 1098 నెంబర్ ను ఎప్పుడు అందుబాటులో ఉంచుకొవాలని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ 1098 ను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ఐసిడిఎస్ సూపర్వైజర్ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జేసుదాసు,రాజారెడ్డి,ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు వేంపల్లె విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె ఆగస్టు 21:-**వేంపల్లె.లోని ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ ల్లో మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎడిఇ వెంకట నాగేంద్ర గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేంపల్లెలోని 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి ఐటిఐ ఫీడర్ లో ఎల్ సి తీసుకోవడం జరిగిందని చెప్పారు. రిజిస్టర్ కార్యాలయం , కెనరా బ్యాంక్ , బిఎస్ ఎన్ ఎల్ కార్యాలయం, నాలుగు రోడ్ల కూడలి, పిరమిడ్ నగర్, మదర్ థెరిస్సా స్కూల్ ప్రాంతాల్లో ప ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ప్రశాంతంగా శాంతియుతంగా సామరస్య వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం

**● జిల్లా ఎస్పీ ఇ.జి. అశోక్ కుమార్**




**కడప ఆగస్ట్ 21:-**వినాయక చవితి పండుగ ప్రారంభం నుండి నిమజ్జనం వరకు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూచన అనుమతులు, చట్టపరమైన చర్యలుజిల్లాలోని వినాయక ఉత్సవాలకు ganeshutsav.net వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో సింగిల్ విండో విధానంలో మాత్రమే అనుమతులు పొందాలి. అనుమతి పత్రంలో పేర్కొన్న నిబంధనలను తప్పక పాటించాలి. ప్రైవేట్ స్థలంలో మంటపం ఏర్పాటు చేస్తే స్థల యజమాని రాతపూర్వక అనుమతి తప్పనిసరి. మంటపం కోసం అనుమతి పత్రాల ప్రతులను మంటపంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి**పర్యావరణ పరిరక్షణ** ఉత్సవాల్లో పర్యావరణ కాలుష్యానికి గురి కాకుండా కేవలం మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే ఉపయోగించాలి. PoP (Plaster of Paris) విగ్రహాలు పూర్తిగా నిషేధం. మంటపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఉత్సవం ముగిసిన తరువాత, విగ్రహ నిమజ్జనానికి ప్రభుత్వం గుర్తించిన ఘాట్లను మాత్రమే ఉపయోగించాలి.**భద్రతా చర్యలు** ప్రతి మంటపం వద్ద CC కెమెరాలు, ఫైర్ఎక్స్టింగ్విషర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే పోలీస్, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలి ఉత్సవాల సమయంలో ప్రతి మంటపంలో కనీసం 5-10 మంది వాలంటీర్లు విధులు నిర్వహించాలి. ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి.**శాంతి,సామరస్య వాతావరణం** మంటప నిర్వాహకులు పోలీస్ సూచనలు గౌరవంగా పాటించాలి ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలి. ఇతర మతస్థుల భావాలను దెబ్బతీయకుండా, సోదరభావంతో, పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలి. శాంతి భద్రతను కాపాడటానికి పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందించాలి.ఉత్సవ కమిటీ బాధ్యత ,పోలీస్ సమన్వయం ఎటువంటి అపశృతి, వివాదం, చట్టవిరుద్ధ కార్యకలాపం జరిగితే దానికి పూర్తిగా ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలి ప్రతి మంటప నిర్వాహకులు పోలీస్ శాఖతో నిరంతర సమన్వయం కొనసాగించాలి. విగ్రహం నిమజ్జనం చేసే సమయం, మార్గం, మరియు ప్రదేశం తప్పనిసరిగా పోలీస్ వారికి తెలియజేయాలి. చేయరానివి (DON Ts) **శబ్ద కాలుష్యం,ఇబ్బందులు** అధిక శబ్దం కలిగించే DJ%, డ్రమ్స్, మైక్‌లు వాడకండి. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధం. రాత్రివేళల్లో మంటపాల దగ్గర లౌడ్‌స్పీకర్లు వినియోగించకండి. రోడ్లను ఆక్రమించి వాహన రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఊరేగింపులు నిర్వహించకండి.**వివాదాస్పద కార్యకలాపాలు** వివాదాస్పద, మతపరమైన లేదా రాజకీయ ఉద్రిక్తత ఉన్న ప్రదేశాల్లో మంటపాలు ఏర్పాటు చేయకండి. ఇతరులను రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు, పాటలు, వ్యాఖ్యలు చేయకండి. విభజన, ద్వేషం, అసభ్యత కలిగించే ఏ కార్యక్రమాలు జరగకూడదు. పోలీస్ అనుమతి లేకుండా ఊరేగింపులు, DJ, బాణసంచా, మద్యం సేవనాలు, జూదం, అసాంఘిక చర్యలు జరగకూడదు.గణేష్ ఉత్సవాలు భక్తి వాతావరణంలో, శాంతి మరియు సామరస్యంతో జరగాలి. ప్రతి మంటప నిర్వాహకుడు పోలీస్ శాఖతో సహకరించి, చట్టపరమైన నియమాలు పాటిస్తూ, పర్యావరణహితంగా ఉత్సవాలను నిర్వహించాలి

# అంబకపల్లె గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలు

**వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు**

**ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న అంబకపల్లె**



**పులివెందుల రూరల్ ఆగస్ట్ 21:-**కడప జిల్లా లింగాల మండలం అంబకపల్లె గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలకు గ్రామ పెద్దలు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. గంగమ్మ తల్లి 3వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించన్నారు. అంబకపల్లె గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గడచిన రెండేళ్లుగా ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మూడవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి గంగమ్మకు ప్రత్యేక పూజాలు కుంకుమార్చన, అభిషేకంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించనున్నారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించనున్నారు. అనంతరం భక్తుల కు భోజనాలు భారీగా ఏర్పాటు చేశారు, ప్రత్యేకంగా భజనలు ఆకట్టుకోనన్నాయి,, ఇప్పటికే అంబకపల్లె ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ వేడుకలను పురష్కరించుకుని బంధువులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన కుటుంబీకుల రాకతో గ్రామం సందడిగా మారింది.

# 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధనకై మహాధర్న

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్**



**తొండూరు ఆగస్ట్ 21:-** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు సాధనకై మహాధరణ జయప్రదం చేయాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫారం ఆధ్వర్యంలో తొండూరు మండలం సంతకోవూరు గ్రామంలోని జడ్పీహెచ్చీ హై స్కూల్ నందు ధర్నా పోస్టర్ సంఘం నాయకుల ఆవిష్కరించడం జరిగినది.అనంతరం 2003-డిఎస్సి టీచర్స్ ఫారం జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2003 డిఎస్సి లో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57లో జారీ చేయడం జరిగినది ఆ విధంగానే అన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ ఉన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో అనుసరించి అర్హత కలిగిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజయవాడలో ఈనెల 25న నిర్వహించే మహా ధర్నాలో సెప్టెంబర్ 2004 ముందు నోటిఫికేషన్ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని మహాధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ విడుదలలో 2003 డిఎస్సి టీచర్స్ ఫారం పులివెందుల నియోజకవర్గం కన్వీనర్ ఎంవి రమణారెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# నిర్దేశిత లక్ష్యం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలి

**● జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**కడప టౌన్ ఆగస్టు 21 :-** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు పెండింగ్ లేకుండా.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (GSDP), ఎంఐ ట్యాంకులు,గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, స్వమిత్వ కార్యక్రమం, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులపై సూచనలు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు, అమలు, దిగువ కోర్టులలో ఖాళీగా ఉన్న లా ఆఫీసర్ పోస్టుల భర్తీ, రీ సర్వే, ఇసుక సరఫరా తదితర అంశాలపై.. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు.. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై వీక్లీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు.ప్రస్తుతం.. వర్షాలు విరివిగా కురుస్తున్నందున జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్రా అవార్డుల ప్రదానంకు సంబంధించి.. ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ఇసుక సేకరణ సాధ్యం కాదు కాబట్టి ఇప్పటినుంచి అవసరమైన మేర ఇసుక నిల్వలను పెంచుకోవాలని ప్రభుత్వం సూచించిందని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో.. అందుబాటులో ఉన్న జలవనరులను సంరక్షించుకునే చర్యలను చేపట్టాలన్నారు. భూగర్భ జల వనరులను పెంపొందించడంతో పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపే చర్యలను చేపట్టాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాల పర్ఫార్మెన్స్ రిపోర్టును ప్రతి రోజు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని బ్రహ్మాండంగా నిర్వహించుకుందాం

**నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి**

**నిర్దేశించిన మార్గాల్లోనే విగ్రహాలను తీసుకెళ్లాలి**

**డి.జె.లు, సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు బంద్: కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి ఆగస్ట్ 21:-** వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, వినాయక సాగర్ లో నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరంలో వినాయక చవితి నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. వినాయక చవితి, నిమజ్జనంలో ఆయా విభాగాల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి అన్ని అనుమతులు పొందేందుకు సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేశామని, తద్వారా త్వరగా అనుమతులు పొందవచ్చునని అన్నారు. ఇక విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల నుండి వినాయక సాగర్ కు వెళ్ళే మార్గాల రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బంది లేకుండా పాండ్ లో నీరు నింపాలని, ర్యాంప్ ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాలను ఏపటికప్పుడు శుభ్రం చేయించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఎక్కువ వెలుగులు వచ్చేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎస్పిడిసిఎల్ అధికారులకు సూచించారు. అరటి మాన్లు, మామిడి తోరణాలు, తదితర అలంకరణలు, డివైడర్లు ఏర్పాటు చేయాలని టిటిడి అధికారులకు సూచించారు. బోట్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఫైర్, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మండపాల వద్ద సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు లేకుండా చూడాలని అన్నారు. ఊరేగింపులో డీజే సౌండ్లు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. విగ్రహాలు తీసుకెళ్లే మార్గంలో చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు గతంలో జరిగిన నిమజ్జన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని అందరూ కలసి కట్టుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు మెంబర్ విజయకుమార్, ఏఎస్పీ మనోహర ఆచారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఎస్పిడిసిఎల్ ఎస్.ఈ. సురేంద్ర నాయుడు, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, ఈ.ఈ.రవీంద్ర, డి.సి.పి.ఖాన్, డిఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, తహసీల్దార్ సురేష్ బాబు, ఫైర్, ఆర్టీసీ, మత్స్య శాఖ, టూరిజం శాఖ, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణి చేసిన అధికారులు

**దంతాలపల్లి ఆగస్టు 21:**దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ యూరియా పంపిణి కార్యక్రమం తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి వాహిని, ఎస్సై రాజు వీరి ముగ్గురి సమక్షంలో ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా పంపిణి చేశారు. మొత్తం ముప్పై మెట్రిక్ టన్నుల యూరియాను ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్కు గాను సరిపోయే యూరియా అందుబాటులోకి రానుంది. కావున రైతులెవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి వాహిని తెలపడం జరిగింది.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

### - 71 మందికి వైద్య పరీక్షలు: ఎం.ఎల్.హెచ్. పి అంజలి

**నరసింహుల పేట ఆగస్టు 21:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు కౌసల్య దేవి పల్లి ఉపకేంద్రము బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 71 మందికి బిపి మరియు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారం మరియు శుక్రవారం రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని ఎం.ఎల్.హెచ్.పి జి. అంజలి గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశాలు ధనమ్మ, ఉపేంద్ర, పద్మ. తో పాటుతదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని ఆహ్వానించిన తీజ్ కమిటీ సభ్యులు

**నర్సింహులపేట, ఆగస్టు 21:**నర్సింహులపేట మండలంలోని బంజారా హిల్స్ యూనియన్ తీజ్ కమిటీ సభ్యులు గురువారం మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ను కలిసి తీజ్ నిమజ్జన ఉత్సవానికి ఆహ్వానించారు. ఈనెల 24వ తేదీన తీజ్ నిమజ్జనానికి రావాలని తీజ్ కమిటీ ఎస్పీ ను తప్పక కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఎస్పీని కలిసిన వారిలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు దస్రు నాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్ నాయక్, తీజ్ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షుడుభూక్యా రమేష్ నాయక్, కమిటీ సభ్యులు వీరన్న , రాజ్ కూమార్,శంకర్,రమేష్,రాము పాల్గొన్నారు.

### మృతుడు దుంపల రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి

**యాదాద్రి ఆగస్టు 21:** యాదగిరిగుట్ట మం డలం కాచారం గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా నాయకులు దుంపల రామ్ రెడ్డి మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# మానసిక దృఢత్వం విద్యార్థులకు ఎంతో అవసరం



**కడప ఆగస్టు 21:-** కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల, కడపలో 2025 ఆగస్టు 21న ఫ్రెష్మన్ ఇండక్షన్ కార్యక్రమం లో భాగంగా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మానసిక దృఢత్వంను విద్యార్థులు ఎలా అలవరచుకోవాలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజీవ్ గాంధీ మెడికల్ సైన్సెస్ కడపలోని ప్రఖ్యాత మానసిక వైద్య నిపుణులు డా. ఆర్. వెంకట రాముడు హాజరై విద్యార్థులను ఉద్దేశించి చక్కగా ప్రసంగించారు. ఈ ప్రసంగంలో డా. రాముడు మానసిక ఆరోగ్యానికి విద్యార్థులు ఇచ్చే ప్రాధాన్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. కళాశాల దశలోకి అడుగుపెట్టే విద్యార్థులు ఎదుర్కొనే మానసిక సవాళ్లను వివరించి, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ స్థిరత్వం, ధైర్యాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. **యువతలో డ్రగ్స్ వాడకంపై హెచ్చరిక** ఈ సందర్భంగా ఆయన 15-25 సంవత్సరాల వయస్సు గల యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఆసక్తి, తోటి పిల్లల ఒత్తిడి మరియు ఒత్తిడి కారణంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు లోనవుతారని, అది త్వరగా అలవాటుగా మారి జీవితాన్ని దెబ్బతీయగలదని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల మెదడు, గుండె, కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలపై కలిగే దుష్ఫలితాలను వివరించడంతో పాటు విద్యాభ్యాసం మరియు వృత్తి జీవితం పై వాటి ప్రభావాన్ని వివరించారు. 'నశా ముక్త్ భారత్ అభియాన్' వంటి జాతీయ స్థాయి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు, డీ-అడిక్షన్ కేంద్రాల సహాయం తీసుకోవాలని ప్రోత్సహించారు. డ్రగ్స్‌కు నో చెప్పండి జీవితానికి అవును చెప్పండి" అనే నినాదంతో ఆయన విద్యార్థులను చైతన్యపరచారు. **వ్యక్తిత్వ వికాసానికి ఇది గొప్ప దశ** "కళాశాల విద్య కేవలం పాఠశాల స్థాయి విద్యను మించినది మాత్రమే కాకుండా, ఇది వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమైన దశ," అని డా. రాముడు అన్నారు. "విద్యార్థులు మేధస్సు అభివృద్ధితో పాటు మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిగణించాలి," అని సూచించారు. **ఇంటరాక్టివ్ సెషన్‌తో ముగింపు** కార్యక్రమం చివరిలో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు డాక్టర్ రాముడు తో తమ సందేహాలను నేరుగా చర్చించుకునే అవకాశం పొందారు. పరీక్షల ఒత్తిడి, అధ్యయన సమయ నిర్వహణ, ఆరోగ్యకర జీవనశైలి వంటి అంశాలపై చర్చించి చక్కటి సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల మనోబలాన్ని పెంచే విధంగా, విజ్ఞానంతో పాటు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని కలిగించేలా వుందని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. రామచంద్రారెడ్డి ప్రొఫెసర్ మరియు హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతిబీ ఇండక్షన్ కార్యక్రమ నిర్వాహకులు టి. రమేష్ బాబు, మేరీ జాస్మిన్ అధ్యాపకులు మరియూ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్నహోబిలాన్నీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా...

### ● పాలకమండలి చైర్మన్ బరిలో మహిళా బిజెపి నేత సౌభాగ్య శ్రీరామ్

**ఉరవకొండ ఆగస్టు 21: -** సుప్ర సిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పాలకమండలి చైర్మన్ బరిలో జిల్లా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య శ్రీరాం ఉన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీలో ఆమె ఉన్నారు. ఆమె చురకైన కార్యకర్త నుంచి జిల్లాస్థాయి నాయకురాలుగా అంచలంచలుగా ఎదిగారు. సామాజిక స్పృహ, మంచి ఆధ్యాత్మిక చింతన కలిగి ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటులో దగ్గుపాటి సౌభాగ్య శ్రీరామ్ కీలక భూమిక పోషించారు. తాజాగా గురువారం దేవస్థానంలో బిజెపి నేతలు సంధి రెడ్డి నారాయణస్వామి, దగ్గుపాటి శ్రీరామ్, దేవేంద్ర పలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలకమండలి చైర్మన్ దరఖాస్తును తీసుకొని నింపారు. పాలకమండలి చైర్మన్ బరిలో దగ్గుపాటి సౌభాగ్య శ్రీరామ్ ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సౌభాగ్య శ్రీరామ్ మాట్లాడుతూ తాను చైర్మన్గా ఎంపిక అయితే దేవస్థానాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.



రతనిర్మాణ చొరవ తీసుకుంటామన్నారు. సాలగ్రామ ఏర్పాటు భక్తుల వసతిగృహాల ఏర్పాటు చేసి పెన్నహోబిలంలో జింకల ఏర్పాటు చేస్తామని తెలిపారు. పెన్నహోబిలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. సంస్కృతి సంప్రదాయాలకు భక్తులు పెద్దపీట వేసి కార్మికులను నియమించాలని బిజెపి నేతలు దేవస్థాన ఉన్నతాధికారులను కోరారు. ఇది ఇలా ఉండగా పాలకమండలి చైర్మన్ అధ్యక్ష స్థానం కోసం రాంపల్లి గ్రామానికి చెందిన రేగటి నాగరాజు టిడిపి నాయకులతో కలిసి దరఖాస్తు దాఖలు చేసుకున్నారు. ఇప్పటికీ పాలకమండలి చైర్మన్ పోటీలో ఓసి ఒక మహిళ , ఒక బీసీ నాయకుడు బరిలో ఉన్నారు.

# ప్రాంతీయ పత్రికలకు న్యాయం చేయండి

### ● నాన్ ఎం ప్యానెల్మెంట్ వాటికీ కూడా స్టేట్ హెడ్ క్వార్టర్ లో అక్రిడేషన్లు ఇవ్వండి ● చిన్న పత్రికల మనుగడకు సహకరించండి ● సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని కోరిన ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం నాయకులు

### ● మరోసారి పూర్తిస్థాయిలో చర్చిస్తాం

### ● అందరికీ న్యాయం చేస్తాం మంత్రి పార్థసారథి



**విజయవాడ ఆగస్టు 21:-** నూతన అక్రిడేషన్ జీవోతో చిన్న పత్రికలకు అన్యాయం జరుగుతుందని స్టేట్ హెడ్ క్వార్టర్ లో ప్రాంతీయ పత్రికలకు ప్రాధాన్యత కల్పించి, నాన్ ఎం ప్యానెల్మెంట్ పత్రికలకు అక్రిడేషన్ లు మంజూరు చేయాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసాద్ బాబు, ఏపీ జేయు నాయకులు కాకుమాను వేణు వెలగపూడి లోనే సచివాలయంలో పబ్లిసిటీ సెల్ లో కలిసి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వం వల్ల ప్రాంతీయ పత్రికలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితికి వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చింది.. చిన్న పత్రికల సమస్యలు తీరతాయని అందరూ ఎదురు చూస్తున్న వేళ ప్రాంతీయ పత్రికలకు నిరాశే ఎదురవుతుంది. ఎన్నో వ్యయప్రయాసలు పడి పత్రికలు నడిపిస్తూ ఇబ్బంది పడుతున్నాము. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాము. ఎంతో కష్టం మీద పత్రిక నడుపుతూ కొంతమేర నిరుద్యోగ సమస్యను కూడా తీరుస్తున్నాము. మాకు ప్రభుత్వం నుంచి చేయూతనివ్వాలని కోరతున్నాము. యాడ్ ఎలా గో ఇవ్వడం లేదు. కనీసం అక్రిడిటేషన్లు అయినా పూర్తి స్థాయిలో ఇస్తారని ఆశిస్తున్నాము. స్టేట్ హెడ్ క్వార్టర్లో నాన్ ఎంప్యానల్మెంట్ పత్రికలకు అక్రిడిటేషన్లు లేకుండా చేశారు. ఇదే జరిగితే చాలా పత్రికలకు అన్యాయం జరుగుతుంది. కనీసం సీఆర్డీఏ పరిధిలో ఉన్న వాన్ ఎంప్యానల్మెంట్ పత్రికలకు స్టేట్లో 2o2 అక్రిడిటేషన్లు ఇప్పించాల్సిందిగా కోరుతున్నాము అలాగే రాష్ట్రంలోని నాన్ ఎంప్యానల్మెంట్ పత్రికలకు ఉమ్మడి జిల్లాలో కూడా ప్రాధాన్యత కల్పించాలి. ఎడిషన్ కలిగిన జిల్లాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరుతున్నాము.

## 10-15 ఏళ్లుగా పెన్షన్ తీసుకుంటున్న దివ్యాంగులు ఒక్క రోజులోనే అనర్హులా?

### కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

**రాయచోటి ఆగస్టు 21 :** దివ్యాంగ పెన్షన్లను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ సి,ఎస్ టి,బిసి ,మైనారిటీ లకు 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ హామీని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం వస్తున్న పెన్షన్లను తొలగించే పనిలో పడిందన్నారు. తొలివిడతగా దివ్యా0గ, ఆరోగ్య పెన్షన్లపై కన్నేసింద న్నారు. కూటమి వచ్చీ రాగానే కొత్త పంథాకు తెరదీసి, రీవేరిఫికేషన్, రీ అసెస్ మెంట్ పేరిట వికలాంగులంతా మరోసారి వైద్యుల వద్దకు వెళ్లి సదరం సర్టిఫికెట్ చేయించు కోవాలని షరతు పెట్టిందని, వికలాంగత్వం ఎంత ఉందో వైద్యులతో ధృవీకరించి పర్సంటేజీతో సర్టిఫికెట్‌ను తీసుకు రావాలని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టిందన్నారు. దీంతో గత పది,పేదిహేనేళ్లుగా పింఛను తీసుకుంటున్న వికలాంగులు సైతం మళ్లీ సదరం సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు చేసుకుని, వైద్య పరీక్షలు చేయించు కున్నారన్నారు. ఇప్పుడు వైకల్యం శాతం 40 కంటే తగ్గిందన్న సాకుతో చాలా మంది పింఛన్లను తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. దివ్యా0గులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి, వారి బతుకులతో ఆటలాడుకుంటోందని, వారిపై ఎందుకంత కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారో చెప్పాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇస్తున్న పింఛను ఇప్పుడు ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులా? అని ఆయన నిలదీశారు. అప్పటి సిఎం రాజశేఖర్‌రెడ్డి హాయాంలో రూ. 200 పింఛను తీసుకున్న వికలాంగులు అప్పుడు అర్హత సాధించి, ఇప్పుడు అర్హత లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పుడు, ఇప్పుడూ రెండు సార్లూ తనిఖీలు చేసింది వైద్యులే కదా, ఇప్పుడు అంగవైకల్యం తగ్గిందని ధృవీకరిస్తున్న ఈ డాక్టర్లది తప్పా.. లేకపోతే అప్పుడు ఇచ్చిన వైద్యులది తప్పా అని ప్రజలే ప్రశ్నిస్తున్నారన్నారు. ఏళ్ల తరబడి పింఛన్లు తీసుకుంటున్న వికలాంగులను ఒక్కసారిగా అనర్హులుగా ప్రకటించడం న్యాయమా అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం పింఛన్లు సొమ్ము పెంచిది కాబట్టి పింఛనర్ల సంఖ్యను తగ్గించుకోవడానికే పింఛన్లలో కోత విధిస్తోందని ప్రజల నుంచే బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలల కొకసారి కొత్త పెన్షన్లను మంజూరు చేసేవారని ఆయన గుర్తుచేశారు. అదే తరహాలో కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన కోరారు. **అన్నమయ్య జిల్లాలో 3774 మందికి పెన్షన్లను తొలగించడానికి నోటీసులు జారీ...** రాయచోటి నియోజక వర్గంలో 915 మందికి... మండలాల వారీగా... సంబేపల్లె: 118, చిన్నమండెం:65, గాలివీడు:229, రాయచోటి రూరల్ మండలం: 93, రాయచోటి మున్సిపాలిటీ: 85, లక్కిరెడ్డిపల్లె:133, రామాపురం: 192. వీరిలో పుట్టుక నుంచి వైకల్యంతో బాధపడుతున్న వారు ,మంచానికే పరిమితమైన శారీరక, మానసిక వైకల్యం ఉన్న వారికి, ఎన్నో ఏళ్లుగా పెన్షన్ తీసుకుంటున్నవారున్నారు. వైకల్యశాతం తక్కువ, తాత్కాలిక వైకల్యం కారణంగా పింఛన్ నిలిపివేయనున్నట్లు మండల పరిషత్,మున్సిపల్ కార్యాలయాల నుంచి నోటీసులు అందచేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నోటీసులు అందుకున్న వారు అర్హులుగా భావిస్తే తమ వివరాలను ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాలలో అప్పీలు చేసుకోవాలని చేసుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. సెప్టెంబర్ మాసం నుంచి వీరికి పెన్షన్లు వచ్చే అవకాశం ఉండదేమోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యా0గుల శోకం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం నడవలేనివారిని తరచూ ఆసుపత్రుల చుట్టూ తిప్పడం సమంజసం కాదన్నారు. **స్పౌజ్ పెన్షన్లు కొత్తవి అంటూ ప్రచారం..**గత జగన్ ప్రభుత్వంలో పెన్షన్ దారుడు మృతి చెందితే మరుసటి నెలనుంచే అతని భార్యకు (స్పౌజ్) పెన్షన్ మంజూరు అయ్యేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ సైట్ ను క్లోజ్ చేయడంతో ఈ తరహా పెన్షన్లు మంజూరు ఆగిపోయిందన్నారు. 2024 నవంబర్ తర్వాత పెన్షన్ లబ్ధిదారుడు మృతి చెందిన వారికి మాత్రమే స్పౌజ్ పెన్షన్లు ను ఈ ప్రభుత్వం



ఇచ్చిందన్నారు. వీటినే కొత్త పెన్షన్లు అన్నట్లుగా కూటమి నాయకులు హడావుడి చేశారన్నారు భర్తను (పెన్షన్ రాని) కోల్పోయి తీవ్ర ఇబ్బందులలో ఉన్న నిరుపేద మహిళలుకు ఒక్కరికీ కూడా సాదారణ వితంతు పెన్షన్లును ఇవ్వక పోవడం దారుణమన్నారు. సంక్షేమ పథకాలు ఇవ్వడం ఒక్క జగన్ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. **పెన్షన్ ల తొలగింపుపై ప్రభుత్వం పునరాలోచించాలి..అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్ అందించాలి..** నిరుద్యోగం, ఆర్థిక బాధలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు , దివ్యా0గులకు పెన్షన్‌లు ఓ శ్వాస వలె ఉన్నాయన్నారు.. ఇప్పుడు వాటిని కూడా తీసేయడమంటే, వారిని రోడ్డున పడేయడమేనని, మానవత్వానికి విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే తుది నిర్ణయం తీసుకుని పెన్షన్‌లను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు వేరే... పింఛన్లు వేరేనని, అర్హుడికి పింఛన్ ఇవ్వాలన్నదే నిజమైన సంక్షేమమన్నారు. పదేళ్ళు..పదిహేనేళ్లు.. ఇరవై ఏళ్లుగా పెన్షన్ తీసుకుంటున్న వ్యక్తి ఒక్కరోజులో అనర్హుడవడం వెనుక ఉన్న దురుద్దేశాన్ని ప్రభుత్వమొకసారి పునఃసమీక్షించాలని , దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

శుక్రవారం,
22 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం




ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

# యూరియాపై ఎందుకీ దోబూచులాట

## వ్యవసాయ విధానంపై స్పష్టత ఏదీ

## సేంద్రియ వ్యవసాయం చర్యలేవీ

**హైదరాబాద్,ఆగస్ట్21:** యూరియా కోసం రైతులు రోడ్డెక్కుతుంటే ప్రభుత్వం బాధ్యతాయుత ప్రకటన చేయడం లేదు. లేఖలు రాసినా స్పందించడం లేదు. ఇదేదో తమకు సంబంధించిన వ్యవహారం కాదన్న విధంగా మౌనంగా ఉన్నారు. తెలంగాణలో ఇటీవలి వరకు బిజెపి నేతలు ఎదురుదాడి చేశారు. తగినంతగా యూరియా సరఫరా చేసినా బ్లాక్ మార్కెట్‌కు తరలించారని విమర్శలు చేశారు. ఇంతగా బాధ్యతా రహితంగా ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసం. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశు ద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదే. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే బీజేపీలు నేతలు మాట్లాడక పోవడం దారుణం. ఎరువుల కొరతపై కేం÷–రం స్పష్టత ఇవ్వాలి. రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నది. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి వచ్చింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. కేవలం యూరియా కొరతతోనే అన్నదాతలు పడిగాపులు పడుతుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యమో తెలియాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమం గానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధరలు లేక



వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకే సరిపోతుంది. ప్రతి ఎకరాకు కౌలు 10 వేల నుంచి 25 వేల రూపాయల వరకు భూమి యజమానులకు చెల్లించవలసి వస్తుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం మంచిగా అయినప్పటికీ ధరలు రాక నష్టపోతు న్నారు. వర్షాలు లేని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభి స్తూనే ఉన్నాయి. వ్యవ సాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేక పోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకు ంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి.

# నిగ్రహం కోల్పోతున్న నేతలు

## విమర్శల్లో బజారు భాష తగదు



రాజకీయాల్లో విమర్శలు సహజమే. కానీ దానికోసం ఉపయోగిస్తున్న భాషే జుగుప్స కలిగిస్తోంది. నేతలు హుందాగా మాట్లాడాలి. హుందాగా వ్యవహరించాలి. మాటతీరు మనిషి హుందాతనం పెంచుతుంది. అవతలి వ్యక్తిపై ఎంతటి కసి ఉన్నా, వ్యతిరేకత ఉన్నా భాషతో జాగ్రత్తా ఉండాలి. మాట్లాడేప్పుడు నిగ్రహంతో మాట్లాడాలి. ఏదిపడితే అది మాట్లాడడం సరికాదు. భాషను పరిమితి మేరకు ఉపయోగించాలి. మరీ ముఖ్యంగా అధికారంలో ఉన్నప్పుడు కొంత నిగ్రహంగా మాట్లాడాలి. ఎన్నికల సమయంలో ప్రచారం కోసం భాషను ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారు. వాడరాని పదాలన్నీ వాడేస్తున్నారు. సరే ఎన్నికల ప్రసంగం కాబట్టి వదిలేద్దామని అనుకుంటే..నిత్య జీవితంలో కూడా పత్రికల్లో వాడని భాషను వాడుతున్నారు. ఇష్టానుసారం మాటలు తూలుతున్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా నేతలు తమ మాటల్లో అడ్డమైన తిట్లు, బూతులు, ఇతరత్రా వాడకూడని పదాలు దొర్లకుండా చూసుకోవాలి. ఎదుటివారి మీద ఎంతగా కోపం ఉన్నా..అందుకు అనుగుణంగానే భాషను ఉపయోగించాలి. ఈ విషయంలో దివంగత వాజ్‌పేయ్ ప్రసంగాలు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన ఎప్పుడూ పరుషంగా మాట్లాడిన సందర్భాలు లేవు. విమర్శలను కూడా సుతిమెత్తగా చేసేవారు. ఒకవేళ ఎవరైనా తనపై విరుచుకు పడ్డా..ఆయన అంతకు మించిన సంయమనంతో సమాధానం చెప్పేవారు. ఒకవేళ పరుష పదజాలంతో ఎవరైనా దూషిస్తే..మీకు ఇది ఉచితం కాదని సున్నితంగా హెచ్చరిక చేసేవారు. భాష విషయంలో ఈ మధ్య కెటిఆర్, జగన్ పోటీపడి విమర్శలు చేస్తున్నారు. పలు సందర్భాల్లో సిఎం రేవంత్ రెడ్డి కూడా కట్టుతప్పుతున్నారు. సిఎంగా ఆయనకు ఇది ఉచితం కాదు. మంత్రిగా, సిఎంగా చేసిన కెటిఆర్, జగన్‌లకుకూడా ఇది సరికాదు. మహిళానేత రోజా కూడా ఇలాగే మాట్లాడుతుంటారు. తాము పదవుల్లో ఉన్నా లేకున్నా జ్ఞానం లేకుండా మాట్లాడరాదు. ఇలాంటివి ప్రజలు గుర్తిస్తారు. అలాగే హర్షించరని కూడా గుర్తించాలి. తెలంగాణ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఇంకా వాటిని కాంగ్రెస్ గుర్తించనే లేదు. వాటిపైన దృష్టిని కాస్తా ఇప్పుడు విమర్శల మీదకు మరల్చారు. ఎదుటి వారితో సై అంటే సై అనేలా మాటల తూటాలు పేలుతున్నారు. రాజకీయ నాయకులు భాష వాడేప్పుడు నోరు జారరాదని మాజీ ఉపరాష్ట్రపతి వెక్కయ్యనాయుడు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆయన మాటలు మననంలోకి తీసుకోవాలి. రాజకీయాల్లో బజారు భాష రాకుండా చూస్తే మంచిది.

# జాక్ క్రాలీ అద్భుతమైన బ్యాటింగ్



ఇంగ్లాండ్‌లో 'ది హండ్రెడ్' టోర్నమెంట్ మ్యాచ్‌లు శరవేగంగా సాగుతున్నాయ్. ఇందులో ఆగస్టు 20న లండన్ స్పిరిట్, నార్తర్న్ సూపర్‌చార్జర్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు బరిలోకి దిగినప్పటికీ.. జాక్ క్రాలీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. జాక్ క్రాలీ తన పదునైన బ్యాటింగ్‌తో అతడి జట్టు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌ను విజయపథంలో నడిపించాడు. ఈ మ్యాచ్‌లో, లండన్ స్పిరిట్ 8 వికెట్ల తేడాతో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో లండన్ స్పిరిట్ మొదట బ్యాటింగ్ చేసింది. డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్ వంటి దిగ్గజ ఆటగాళ్లు ఉన్నప్పటికీ.. ఆ జట్టు పూర్తిగా నిరాశపరిచింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌పై డేవిడ్ వార్నర్ తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. కేన్ విలియమ్సన్ కేవలం 10 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీని తర్వాత, ఓల్లీ పోప్ అజేయంగా 52 పరుగులు చేశాడు. దీంతో లండన్ స్పిరిట్ 100 బంతుల్లో 135 పరుగులు చేయగలిగింది. నార్తర్న్ సూపర్‌చార్జర్స్ 136 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా ఛేధించగలిగింది. దీనికి జాక్ క్రాలీ, డేవిడ్ మలన్ సహాయం చేశారు. ఈ ఇద్దరు ఓపెనర్లు మొదటి వికెట్‌కు 63 పరుగులు జోడించారు. దీని తర్వాత డేవిడ్ మలన్ అవుట్ కాగా.. జాక్ క్రాలీ ఒక ఎండ్ నుంచి పరుగుల వరద పారించాడు. తన ఇన్నింగ్స్‌లో 38 బంతులు ఎదుర్కొని అజేయంగా 55 పరుగులు చేశాడు. 66 నిమిషాల పాటు కొనసాగిన ఈ ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలీ స్ట్రైక్ రేట్ 144.73 కాగా.. మొత్తం 5 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. ది హండ్రెడ్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌లలో లండన్ స్పిరిట్.. నాలుగో ఓటమిని చవిచూసింది. అటు నార్తర్న్ సూపర్‌చార్జర్స్‌కు ఇది నాల్గవ విజయం. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌కు జాక్ క్రాలీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ



ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్‌ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి. అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.

# పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

## పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వలేం

## కీలక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వం



పాకిస్థాన్‌తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీలో భాగంగా పాకిస్థాన్ జట్టు భారత్‌కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో భారత్‌ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్– పాకిస్థాన్ అంతర్జాతీయ మ్యాచ్‌లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్ ఛార్టర్ ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్‌లో భాగంగా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సంబంధాలు తెంచుకోవాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వచ్చాయి. దీంతో ఇటీవలే జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో కూడా భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌ను జరగలేదు. ఈ పరిస్థితుల్లో ఆసియా కప్‌లో ఏమి జరుగుతుందన్న దానిపై క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. అయితే, తాజాగా కేంద్రం అంగీకారం తెలపడంతో భారత్– పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో గ్రూప్ దశలో భారత్– పాకిస్థాన్ రెండు సార్లు తలపడే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14, 21 తేదీ (గ్రూప్, సూపర్ 4 దశ)ల్లో భారత్–పాక్ మ్యాచ్ ఆడనుంది. అంతేకాకుండా నాకౌట్ దశలోనూ మరోసారి ఇరుజట్లు పోటీపడే ఛాన్స్ కూడా ఉంది. ఫలితంగా ఇరు జట్లు మూడు సార్లు ఆడే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లు అన్నింటికీ దుబాయ్ స్టేడియం వేదిక కానుంది.

# శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగింది

## పాకిస్థాన్‌లో ఉండుంటే ఉన్నత స్థాయి గౌరవం దక్కేది

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ

ఆసియా కప్ 2025 జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం భారత్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో కూడా దీని గురించి చర్చిస్తున్నారు. ఆసియా కప్ జట్టు నుంచి నుంచి శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటడి ఆటగాళ్లను తప్పించడంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందని.. ఈ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఉన్నత స్థాయి గౌరవం దక్కేదని ఆయన అన్నారు. ఆసియా కప్ కోసం భారత్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలకు చోటు దక్కకపోవడంపై బాసిత్ అలీ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటు, 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి ఈ సీజన్‌లో ఆరో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో చోటుదక్కకపోవడం గమనార్హం. కమ్రాన్ అక్మల్‌తో కలిసి ఓ యూట్యూబ్ షోలో బాసిత్ అలీ మాట్లాడుతూ.."శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ పాకిస్థాన్‌లో ఉండుంటే వారు 'ఏ' కేటగిరీలో ఉండేవారు" అని అన్నారు. "అయ్యర్‌కు అన్యాయం జరిగింది. అతను జట్టులో ఉండాల్సింది" అని బాసిత్ అలీ అన్నారు. భారత్‌కు ఏ జట్టు గట్టి పోటీ ఇస్తుందో కూడా బాసిత్ అలీ పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ పేరు చెప్పకుండా శ్రీలంకను పేర్కొనడం విశేషం. "భారత జట్టు చాలా పటిష్టంగా ఉంది, వారికి శ్రీలంక మాత్రమే పోటీ ఇవ్వగలదు" అని ఆయన అన్నారు. ఆసియా కప్‌లో భారత్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను సెప్టెంబర్ 19న అబుదాబిలో ఒమన్‌తో ఆడనుంది.



# సెలెక్టర్ల కమిటీ నుంచి శరత్‌కు ఉద్వాసన

## అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ మార్చిన బీసీసీఐ

టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పొడిగించింది. సెలెక్టర్ల కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరించేందుకు ఆయనతో కుదుర్చుకున్న కాంట్రాక్టు వ్యవధిని 2026 జూన్ వరకు పొడిగించింది. దీనిపై కొన్ని నెలల ముందే బీసీసీఐ నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, తాజాగా గురువారం రోజు ఈ విషయం బయటికి వచ్చింది. ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా భారత క్రికెట్ జట్టును కూర్చడంలో అజిత్ అగార్కర్ చూపుతున్న నేర్పు, సమయ స్ఫూర్తి బీసీసీఐ పెద్దలను ఆకట్టుకుంటోంది. అందుకే ఆయన పదవీ కాలాన్ని పెంచినట్లు తెలిసింది. రాబోయే ఆసియా కప్ కోసం భారత జట్టును ప్రకటించిన రెండు రోజులకే ఈ అప్‌డేట్ బయటికి రావడం గమనార్హం. సీనియర్ మహిళలు, జూనియర్ పురుషుల భారత టీమ్‌లకు సంబంధించిన సెలెక్షన్ కమిటీల్లోనూ బీసీసీఐ కొత్త సభ్యులను నియమించనుంది. ఇందుకోసం దరఖాస్తులను ఆహ్వానించనుంది. భారత సీనియర్ మహిళల క్రికెట్ టీమ్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ నీతూ డేవిడ్‌తో పాటు సభ్యులు ఆరతి వైద్య, మిథు ముఖర్జీల ఐదేళ్ల పదవీకాలం త్వరలో ముగియనుంది. భారత జూనియర్ పురుషుల టీమ్ సెలెక్షన్ కమిటీలో ప్రస్తుతం తిలక్ నాయుడు, రాణాదేవ్ బోస్, హర్విందర్ సింగ్ సోధి, పాథిక్ పటేల్, క్రిషేన్ మోహన్ ఉన్నారు.



ఈ కమిటీలోనూ బీసీసీఐ మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. 2023 జూన్‌లో టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్‌గా మాజీ పేసర్ అజిత్ అగార్కర్ బాధ్యతలను చేపట్టారు. నాటి నుంచి భారత జట్టు విజయాల్లో, సమయోచితంగా టీమ్‌ను కూర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024లో టీ20 వరల్డ్ కప్‌ను, 2025 సంవత్సరం ఆరంభంలో ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్‌ఇండియా గెల్చుకుంది. అంతకు ముందు 2023లో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్‌లోనూ టీమ్‌ఇండియాను ఫైనల్‌కు చేర్చడంలోనూ చీఫ్ సెలెక్టర్ అగార్కర్‌దే ముఖ్య భూమిక. టీమ్‌ఇండియ టెస్ట్ జట్టు కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు, భారత టీ20 టీమ్ కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు ఇవ్వాలనే నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకోవడంలోనూ ప్రధాన పాత్ర అగార్కర్‌దే. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్‌ల రిటైర్‌మెంట్ ప్రభావం పడకుండా టీమ్‌ఇండియాను అగార్కర్ చాలా నేర్పుతో కూర్చారు. దీన్ని బీసీసీఐ గుర్తించింది. ప్రస్తుతం కోహ్లీ, రోహిత్‌లు కేవలం వన్డేల్లో ఆడుతుండగా, అశ్విన్ అన్ని ఫార్మాట్లకు గుడ్‌బై చెప్పాడు.

శుక్రవారం,
22 ఆగస్టు 2025

తెలుగు-వెలుగు





# కృతి శెట్టికి కోలీవుడ్ కలిసొచ్చేనా?

తెలుగు తెరపై అందమైన కథానాయికలుగా చాలామంది సందడి చేశారు. అయితే టీనేజ్ లోనే తెరపైకి వచ్చి .. మొదటిలో సినిమాతోనే ఒక ఊపు ఊపేసిన హీరోయిన్స్ చాలా తక్కువనే చెప్పాలి. అలాంటి అతికొద్ది మంది హీరోయిన్స్ లో కృతి శెట్టి ఒకరనే విషయాన్ని ఒప్పుకోవాలి. 'ఉప్పెన' సినిమాతో పరిచయమైన ఈ బ్యూటీ, కుర్రకారు మనసులలో మరో హీరోయిన్ లేకుండా చెరిపేసింది. ఈ మధ్య కాలంలో ఇంతటి అందమైన అమ్మాయి తారసపడలేదనే అంతా అనుకున్నారు. 'ఉప్పెన' సినిమా చూసిన టీనేజ్ కుర్రాళ్లంతా కృతి శెట్టి అభిమానుల జాబితాలో చేరిపోయారు. ఆమె ఫాలోయింగ్ ఒక రేంజ్ లో పెరిగిపోయింది. అందుకు తగినట్టుగానే మొదటి మూడు సినిమాలతోనే హ్యాట్రిక్ హిట్ కొట్టింది. అయితే ఆ తరువాతనే పరాజయాల పరంపర మొదలైంది. పెద్ద బ్యానర్లు .. క్రేజ్ ఉన్న హీరోలు .. అంతో ఇంతో కంటెంట్ ఉన్న సినిమాలు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సక్సెస్ లేని చోట అవకాశాలు అడుగుపెట్టబోమనడం సహజమే కదా. తెలుగులో అవకాశాల కోసం ఎదురుచూస్తూ కూర్చోకుండా ఆమె కోలీవుడ్ కి తన మకాం మార్చింది. అక్కడ ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు తమిళ సినిమాలు ఉన్నాయి. కార్తీ .. రవి మోహన్ .. ప్రదీప్ రంగనాథ్ సరసన ఆమె మెరవనుంది. ఈ మూడు సినిమాలు భారీ బడ్జెట్ తో కూడినవే కావడం విశేషం. ప్రదీప్ రంగనాథ్ జోడీగా చేసిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' వచ్చేనెల 18న విడుదల కానుంది. ఈ మూడు సినిమాలలో ఏ రెండు హిట్ కొట్టినా కృతి మరింత స్పీడ్ అందుకునే ఛాన్స్ ఉంటుంది.



# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది

%ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు.క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# తన ఫిట్‌నెస్ సీక్రెట్ చెప్పిన అక్షయ్ కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన ఫిట్‌నెస్‌కు ఎంత ప్రాధాన్యతనిస్తారో అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన తన ఆరోగ్య రహస్యాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి తాను పాటించే ఒక ముఖ్యమైన నియమం సాయంత్రం 6:30 గంటలకల్లా రాత్రి భోజనం పూర్తి చేయడమని ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ ఆసక్తికర విషయాలను తెలిపారు.రాత్రి త్వరగా భోజనం చేయడం ఎందుకు ముఖ్యమో అక్షయ్ కుమార్ వివరించారు. "మనం రాత్రి నిద్రపోతున్నప్పుడు కళ్లు, కాళ్లు, చేతులతో పాటు శరీరంలోని అన్ని భాగాలు విశ్రాంతి తీసుకుంటాయి. కానీ, మనం ఆలస్యంగా భోజనం చేయడం వల్ల కడుపు మాత్రం రాత్రంతా పనిచేస్తూనే ఉంటుంది" అని ఆయన అన్నారు. "మనం ఉదయం లేచేసరికి కడుపు విశ్రాంతి తీసుకునే సమయం వస్తుంది. కానీ మనం అల్పాహారం తినడంతో దానికి మళ్లీ పని మొదలవుతుంది. చాలా రోగాలకు మూలం కడుపేనన్న విషయం మనందరికీ తెలుసు" అని ఆయన పేర్కొన్నారు.రాత్రి 6:30 గంటలకు భోజనం చేయడం వల్ల, మనం నిద్రపోయే సమయానికి అంటే 9:30 లేదా 10 గంటలకల్లా ఆహారం పూర్తిగా జీర్ణమై కడుపు కూడా విశ్రాంతి తీసుకోవడానికి సిద్ధంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇదే తన ఆరోగ్య రహస్యమని, ఇలా చేయడం వల్ల రోగాలు దరిచేరవని సూచించారు. అంతేకాకుండా, తాను ప్రతి సోమవారం ఉపవాసం ఉంటానని అక్షయ్ కుమార్ మరో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "ఆదివారం రాత్రి భోజనం చేశాక, సోమవారం రోజంతా ఉపవాసం ఉండి మంగళవారం ఉదయం భోజనం చేస్తాను" అని ఆయన తెలిపారు.

# 'విశ్వంభర' గ్లింప్స్..

మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రెస్టీజియస్ మూవీ విశ్వంభర. చిరంజీవి లీడ్ రోల్ పోషిస్తుండగా.. బింబిసార ఫేమ్ వశిష్ట మల్లిడి సోషియో ఫాంటసీ అడ్వెంచర్ కథతో తెరకెక్కిస్తున్నారు. చిరంజీవి సరసన సౌత్ సినీ ఇండస్ట్రీ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఆషిక రంగనాథ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ లో నటిస్తుండగా.. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు పోషిస్తున్నారు. బీ టౌన్ బ్యూటీ మౌనీ రాయ్ స్పెషల్ సాంగ్ తో సందడి చేయనుండగా.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న విశ్వంభర షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అయితే ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఆ మూవీ.. ఇప్పుడు వచ్చే ఏడాది సమ్మర్ కు విడుదల కానుంది. ఆ విషయాన్ని చిరంజీవి స్వయంగా అనౌన్స్ చేశారు. ఇప్పుడు ఆయన బర్త్ డే (ఆగస్టు 22) సందర్భంగా గ్లింప్స్ ను గురువారం సాయంత్రం రిలీజ్ చేశారు మేకర్స్. ప్రస్తుతం సోషల్ మీడియాలో గ్లింప్స్ ఫుల్ వైరల్ అవుతోంది. సినీ ప్రియులను తెగ మెప్పిస్తోంది. సినిమాపై అంచనాలు పెంచుతోంది. వీఎఫ్ ఎక్స్ కు అధిక ప్రాధాన్యమిస్తూ మూవీ తెరకెక్కినట్లు గ్లింప్స్ బట్టి అర్థమవుతోంది. అయితే ఈ విశ్వంభరలో అసలేం జరిగిందో ఈ రోజైనా చెప్తావా? అంటూ ఓ పిల్లాడి మాటలతో గ్లింప్స్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఒక్కడి స్వార్థం యుద్ధంగా మారి అంతులేని భయాన్నిచ్చింది. అంతకుమించిన మరణశాసనాన్ని రాసింది. కొన ఊపిరితో బతుకున్న ఓ సమూహం తాలూకు నమ్మకం.. అలసిపోని ఆశయానికి ఊపిరి పోసేవాడు ఒకడొస్తాడని.. అంటూ మెగాస్టార్ ను పరిచయం చేశారు. ఆ తర్వాత పిల్లాడు ఎవరినీ అడగ్గా.. చిరును రివీల్ చేశారు. అయితే గ్లింప్స్ లో డైలాగ్ హైలెట్ గా నిలిచింది.




# సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డు... వేతనాల పెంపునకు నిర్మాతల అంగీకారం



గత 18 రోజులుగా తెలుగు సినీ పరిశ్రమను స్తంభింపజేసిన కార్మికుల సమ్మెకు తెరపడింది. కార్మికుల వేతనాలను 22.5 శాతం పెంచేందుకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రతిష్టంభన వీడింది. తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సఫలం కావడంతో, శుక్రవారం నుంచి సినిమా షూటింగులు తిరిగి ప్రారంభం కానున్నాయి.వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు దిగడంతో టాలీవుడ్‌లో చిత్రీకరణలన్నీ నిలిచిపోయాయి. ఈ సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి చేసిన సూచన మేరకు ఫిల్మ్ ఛాంబర్, ఎఫ్‌డీసీ, కార్మిక శాఖ రంగంలోకి దిగాయి. నిర్మాతలు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరిగిన త్రైపాక్షిక చర్చలు ఫలించాయి. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఇరు పక్షాలు ఒకరి సమస్యలను ఒకరు అర్థం చేసుకున్నాయని, సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఒప్పందం వివరాలను కార్మిక శాఖ అదనపు కమిషనర్ గంగాధర్ వెల్లడించారు. కార్మికులు 30 శాతం వేతన పెంపు డిమాండ్ చేయగా, సుదీర్ఘ చర్చల తర్వాత 22.5 శాతం పెంపునకు ఇరువర్గాలు అంగీకరించాయని ఆయన వివరించారు. ఈ పెంపు మూడేళ్లలో దశలవారీగా అమలు కానుంది. రూ.2 వేల లోపు వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 15 శాతం, రెండో ఏడాది 2.5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున పెంపు ఉంటుంది. అదేవిధంగా, రూ.2 వేల నుంచి రూ.5 వేల మధ్య వేతనం ఉన్నవారికి మొదటి ఏడాది 7.5 శాతం, రెండో ఏడాది 5 శాతం, మూడో ఏడాది 5 శాతం చొప్పున వేతనాలు పెరగనున్నాయి.ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామని, శుక్రవారం నుంచి కార్మికులందరూ విధులకు హాజరవుతారని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. పరిశ్రమ అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడుతుందని, ముఖ్యమంత్రికి వారు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. తాజా ఒప్పందంతో టాలీవుడ్‌లో మళ్లీ సినిమా చిత్రీకరణలు ఊపందుకోనున్నాయి

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656